స్థాపితము 1926 రిజిష్టర్ నెం. ఎ- 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 16 సంచిక 110 * హైదరాబాద్ 27-4-1963 శనివారము * 4 పేజీలు 7 నయాపైసలు

లావోస్‌లో మళ్ళీ యుద్ధ ప్రజ్వలన

వింటియాన్, ఏప్రిల్ 26: నిన్నటి నుండి మళ్ళీ లావోస్‌లో యుద్ధం ప్రారంభమైనట్లు పాథెట్ లావో దళాలతో సావన్న ఖెట్‌కు తూర్పుగా రాయల్ సేనా దళాలు రెండు పోరాడుతున్నట్లు దక్షిణ పక్ష నాయకుడు జనరల్ ఫోమి నోసవాన్ ప్రతినిధి ఒకరు నేడు వెల్లడించారు. లావోస్, థాయిలాండ్ సరిహద్దుల సమీపానగల సావన్న ఖెట్ దక్షిణ పక్ష కేంద్రం. దీనికి 50 కిలో మీటర్ల పశ్చిమాన బన్‌నాన్ బమరావు గ్రామంలో యుద్ధం సంభవించిందట. మాస్కోలో నేడు కృశ్చేవ్ లావోస్ మిశ్రమ పరిషత్వానికి మూలమైన ఒప్పందాన్ని రష్యా మన్నిస్తున్నదని ఒక ప్రకటన చేశాడు. అమెరికా ప్రతినిధి హారిమన్ నేడు రష్యా విదేశాంగమంత్రి గ్రోమికోను కలిశాడు.

తాసిల్దార్లకు, మెడికలాఫీసర్లకు నిబంధన

ఏలూరు, ఏప్రిల్ 26: ప్రతి తహసిల్దారూ రెండేళ్ళు వి.డి.ఓ. గా పనిచేయాలనీ, ప్రతి మెడికలాఫీసరూ రెండేళ్లు ఏదో ప్రాథమికారోగ్య కేంద్రంలో పనిచేయాలనీ నిబంధించేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు పంచాయతీరాజ్ మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి బుధవారం నాడు పశ్చిమ గోదావరి జిల్లా పంచాయతీల అధికార అనధికార ముఖ్యుల సభలో ప్రసంగిస్తూ తెలిపారు. అధికారులు పంచాయతీరాజ్ వ్యవస్థల సమావేశాలకు తప్పకుండా హాజరు కావాలని ఆయన చెప్పారు. అధికారులు అనధికారులతో కలిసి పనిచేయడం అలవర్చుకోవాలని కూడా ఆయన సూచించారు.

కాశ్మీర్ చర్చలు సాగినా, ముగిసిన మాతీరు మారదు

కాలపరీక్షకు నిలిచే సాహిత్యం సృష్టించినమనీషి

డా॥ గోపాలరెడ్డిచే కవిసమ్రాట్ ప్రశంస: అకాడమీగ్రంథాలకు శ్రీసత్యనారాయణఆవిష్కరణ

(మా విలేఖరి) హైద్రాబాదు, ఏప్రిల్ 26

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఆధ్వర్యాన ఈ సాయంత్రము జరిగిన అభినందనసభలో అకాడమీ అధ్యక్షులు డా॥ బెజవాడ గోపాలరెడ్డి కాలపరీక్షకు నిలువగల సాహిత్యాన్ని సృష్టించిన మనీషిగా కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణను ప్రశంసించారు.

ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలరు డా॥ డి. ఎస్. రెడ్డి ఈ అభినందనసభకు అధ్యక్షత వహించారు. రాష్ట్ర అకాడమీ ఉపాధ్యక్షుడు శ్రీ సత్యనారాయణ కేంద్ర అకాడమీ బహుమతిని అందుకున్నందుకు ఈ అభినందనసభ జరుపబడింది.

మంత్రులచేత గ్రంథావిష్కరణలు జరిపించే పద్ధతినుండి సాహిత్య అకాడమీ వైదొలిగి యీనాడు సమ్మాన్యుడైన పండితుడు సర్వస్వధీన రచనాశీలి అయిన కవిచే గ్రంథావిష్కరణ జరిపించడానికి నిశ్చయించిందని శ్రీ గోపాలరెడ్డి ప్రస్తావించారు. కవిసమ్రాట్ శ్రీ సత్యనారాయణ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రచురించిన ఆరు గ్రంథాలను నేడీసభలో ఆవిష్కరించారు.

భారతీయ సంస్కృతి వైభవాన్ని వైశిష్ట్యాన్ని గ్రహించడానికై వివిధ ప్రాచీన గ్రంథాలలోని చారిత్రక భౌగోళిక శాస్త్రీయ సమాచారాలను పరిశోధించి సమన్వయించి విపుల పరచవలసిన ఆవశ్యకతను శ్రీ సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ దృష్ట్యా అకాడమీ ప్రచురించిన "ప్రాచీనాంధ్ర చారిత్రక భూగోళం" ప్రశంసనీయమైన ప్రయత్నమని ఆయన అన్నారు. అకాడమీ తొలిసారిగా సంస్కృతములో గ్రంథాన్ని ముద్రించింది. తెలుగులోని శతకాలను శ్రీ ఎస్. జి. టి. వరదాచార్యులు సంస్కృతములోనికి అనూదితము చేశారు. ఈ కృషి కూడా ప్రశంసా పాత్రమైనదని శ్రీ విశ్వనాథ పేర్కొన్నారు. శ్రీ వరదాచార్యులకు అకాడమీనుండి రు. 116ల నిధి బహూకరించబడింది.

ఇదే సభావేదికనుండి శ్రీ విశ్వనాథ సత్యనారాయణ తాను అవాంతర పరిస్థితి సందర్భముగా వ్రాసిన మూడు నాటికలను కేంద్ర సమాచార మంత్రి అకాడమీ అధ్యక్షులునగు డా॥ గోపాలరెడ్డికి అంకితమిచ్చారు.

అధ్యక్షత వహించిన డా॥ డి. ఎస్. రెడ్డి ప్రసంగిస్తూ అధ్యయన శీలంతో విజ్ఞానాభివృద్ధికిపాటుపడుతున్నసంస్థలే కావున అకాడమీకి - యూనివర్సిటీకి మధ్య ఇతోధికంగా సహకారము అవసరమని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని భాషలనూ ప్రోత్సహిస్తూ గ్రంథ ప్రచురణలు చేస్తున్న అకాడమీ ఇంగ్లీషు భాషను విడువరాదనికూడా ఆయన సూచించారు.

డా॥ దివాకర్ల వేంకటావధాని విశ్వనాథ సాహిత్యాన్ని గురించి ఉపన్యసిస్తూ సర్వరచనా ప్రక్రియల్లోనూ సాహిత్యాన్ని సృష్టించి సర్వతోముఖ గురుత్వాన్ని శ్రీ విశ్వనాథ సత్యనారాయణ సాధించుకున్నారన్నారు. ఆయన రచనల్లో తలమానికం శ్రీమద్రామాయణ కల్పవృక్షమని పేర్కొంటూ శ్రీ అవధాని దానిలోని అద్భుతకథా కథన పద్ధతిని ప్రశ్రోతల్నిలనాన్ని ఉదాహరించారు.

అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు ధన్యవాదాలు సమర్పించారు.

మానవుని మరోమజిలీ: కావ్యాంకితోత్సవం

ఆంధ్రసారస్వత పరిషత్ ఆవరణలో జరిగిన యీ సాహిత్య సదస్సులోనే శ్రీ బోయిభీమన్న వ్రాసిన "మానవుని మరొక మజిలీ" గేయనాటక కృతి కేంద్ర సమాచారమంత్రి డా॥ గోపాల రెడ్డికి అంకితము ఇవ్వబడింది. ఈ అంకితోత్సవానికి ఉస్మానియా ఆంధ్ర శాఖాధ్యక్షులు ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం అధ్యక్షత వహించారు. శ్రీ భీమన్న సలాంఖనముగా శ్రీ గోపాలరెడ్డిని సమర్చించి కావ్యకన్యక నందించారు.

అంకిత గేయాన్ని కూచిపూడి ఫణితిలో శ్రీ భాగవతుల రామకోటయ్య శిష్యురాండ్రు వెంకటలక్ష్మి, తోయజ మంగళ, విజయలక్ష్మి నర్తించారు.

నెహ్రూ లేఖకు త్వరలో సుకర్నో జవాబు

జకార్తా, ఏప్రిల్ 26

సరిహద్దు సమస్యను గురించి ఇండొనీషియా అధ్యక్షునికి ప్రధాని నెహ్రూ పంపిన లేఖకు జవాబు త్వరలో పంపబడనున్నట్లు విదేశాంగ మంత్రి డా॥ సుబాండ్రియో నేడన్నాడు.

చైనా అధ్యక్షుడు లీ షాన్ చి ఇండొనీషియా పర్యటనకు ముందు శ్రీ నెహ్రూ లేఖ డా॥ సుకర్నోకు చేరింది.

నేటి ఉదయం డా॥ సుబాండ్రియో భారత రాయబారి శ్రీ అప్పా బి. పంత్‌ను కలిసి 45 - నిమిషాలు శ్రీ నెహ్రూ లేఖపై మంతనాలు జరిపాడు.

డా॥ సుకర్నో జవాబు లేఖాంశాలను డా॥ సుబాండ్రియో సూచించలేదు.

ప్రధాని బక్షీగులాంమహమ్మద్ స్పష్టీకరణ

ఇండియా వైభవమే కాశ్మీర్ వైభవమని ప్రకటన

బొంబాయి, ఏప్రిల్ 26

చర్చలు జరగనీ జరుగకపోనీ, చైనా సమస్య ఉండనీ ఊడనీ ఏమైనాసరే కాశ్మీరు భారతదేశాంతర్భాగ మంటూ 1947అక్టోబరులో కావించిన ప్రకటనకు తిరుగులేదనికాశ్మీరు ప్రధాని బక్షీ గులాం మహ్మద్ తన గౌరవార్థము బొంబాయి మేయర్ జరిపిన సభలో ప్రసంగిస్తూస్పష్టపరిచారు. ఎంతోఆలోచించిపరిశీలించియే కాశ్మీరు తన నిర్ణయము గైకొన్నదని ఆయన అన్నాడు.

కాశ్మీరుప్రధానిబక్షీ మూడుదినాల పర్యటనపై నేడుబొంబాయివచ్చాడు.

కాశ్మీరు సమస్యతోసహా అన్నిసమస్యలూ స్నేహపూర్వక సమరస ధోరణిని పరిష్కారం కావాలని ఇండియా ఆశిస్తున్నది కాబట్టి ఇప్పటికి ఐదుసార్లు సాగిన కాశ్మీరు చర్చలు ఇకముందు పదిహేనుసార్లకు 20సార్లకు పెరిగినా పెరుగవచ్చుగాని కాశ్మీరు నిర్ణయానికి తిరుగులేదని బక్షీ అన్నాడు. పంచశీలను మట్టుపెట్టి చైనాదురాక్రమణజరిపితే కాశ్మీరుతో సహా యావత్తుదేశమూ ఏకమై నిలిచిందని బక్షీ ప్రస్తావించాడు. చైనా తన నియంతృత్వ వైఖరితో ఎన్నడూ ఇండియాను గెలువజాలదని బక్షీ ప్రకటించగా హర్షధ్వనులు మిన్నంటాయి.

దేశగౌరవమే కాశ్మీరు గౌరవం, ఇండియా వైభవమే కాశ్మీరు వైభవం అని ఆయన ప్రకటించాడు.

కాశ్మీరు సాధించిన ప్రగతినాయన సమీక్షించారు.

దయానందసరస్వతీ గ్రంథాలయము

1963-64 సంవత్సరమునకు దయానందసరస్వతీ గ్రంథాలయ కార్యవర్గపు ఎన్నికలు ఈమధ్య జరిగి ఈ క్రిందివారు ఏకగ్రీవముగా ఎన్నికైనారు.

అధ్యక్షులు జి.వి. కొండప్ప ఉపాధ్యక్షులు జి.పి.విద్యాసాగర్, కార్యదర్శి బి. సుదర్శన్ గౌడ్, సహాయ కార్యదర్శి యం. బాల్‌కిషన్ దాస్, సలహా కార్యదర్శి ఆర్. సత్యనారాయణరావు. కోశాధిపతి టి. వి. నరసింహులు.

"పెన్ - షన్ లేదు"

హైద్రాబాద్, ఏప్రిల్ 26

రాష్ట్ర సాహిత్య అకాడమీ గ్రంథాలను నేడు ఆవిష్కరిస్తూ కవి సమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ "నేను మంత్రిని కాను, అయ్యే అవకాశమూ లేదు. పైగా ఇప్పుడు కనీసం జీతం వచ్చే ఉద్యోగమైనా లేదు" అని ప్రస్తావించారు. కేంద్రమంత్రి శ్రీ గోపాలరెడ్డి "అవును. పెన్షన్ కూడా లేదు" అన్నారు అందుకు శ్రీ సత్యనారాయణ ఆమోదిస్తూ "నిజమే నాకు పెన్‌షన్ లేదు. పెన్ - నా కలం, షన్ - ఆగుట లేదు." అని తన నిరంతర సాహిత్య తపస్సును చతురోక్తితో సూచించారు. (మా. వి.)

పాపన్నపేటలో వడగండ్లవర్షం

వరిపైరులు నష్టం

(గోలకొండపత్రిక విలేఖరి)

జోగిపేట, ఏప్రిల్ 26

యిక్కడికి 16 మైళ్ల దూరములోనున్న పాపన్నపేటగ్రామములో యీ నెల 22వ తేదీన గాలివానతోకూడిన గొప్పవడగండ్లవర్షం కురిసి వరిపైరులు పూర్తిగా నష్టమైనట్లు శ్రీ కె. విశ్వనాథం, శ్రీ దుర్గాగౌడు, శ్రీ కె. శంకరయ్య డా॥ డి. కిష్టయ్య తెలుపుచున్నారు.

పాపన్నపేటసమీపములోనున్న అన్నవరం, మిన్పూరు, డౌలాపురం మొదలగు గ్రామములు గూడా వడగండ్ల వర్షమునకు గురిఅయి అపారనష్టము కలిగి పశుగ్రాసం కూడా లేకుండా అయినట్లు తెలుస్తున్నది.

పాపన్నపేట మొదలగు గ్రామాల రయితులు రాలిపోయిన వరిపైరు కట్టలు తీసుకొని సమితి అధ్యక్షులు అయిన శ్రీ ఎస్. లక్ష్మారెడ్డి వద్దకు వచ్చినారు. శ్రీ ఎస్. లక్ష్మారెడ్డి రైతులను తహసీలుదారువద్దకు తీసుకవెళ్ళి పరిస్థితులను విన్నవించగా తహసీల్దారు శ్రీ వెంకటేశం పాపన్నపేట పరిసరగ్రామాలు పరిశీలించుటకు డిప్టీతహసీల్దారు శ్రీ చంద్రప్పను ఆదేశించి వెంటనే చింతకుంట, అన్నసాగర్ గ్రామాలు పర్యటించి రిపోర్టు చేయుమన్నారు ప్రభుత్వం రైతులకు తగు సహాయం ఇస్తూ యీ తాలూకా కరువు కాటకాలు తీర్చేందుకు ప్రత్యేక పనులుకల్పించాలని ప్రజలు అభ్యర్థిస్తున్నారు.

నల్లగొండలో మే 1 నుండి ఆక్ట్రాయిపన్ను విధింపు

ఏటా రు. 2లక్షలు ఆదాయం లభించగలదని అంచనా

నల్లగొండ, ఏప్రిల్ 26

ఈ సంవత్సరం మేనెల ఒకటవ తారీకు నుండి నల్లగొండలో ఆక్ట్రాయి పన్ను విధించబడుతుందని పురపాలకసంఘం ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ లక్ష్మీప్రసాద్ నిన్న ఇక్కడ తెలిపారు. ఈ పథకాన్ని ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు చేయబడుతున్నాయి. ఈపన్ను విధింపువల్ల పురపాలకసంఘానికి ప్రతిసంవత్సరం దాదాపు రెండులక్షల రూపాయల ఆదాయం చేరూరవచ్చని ఆయన తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో యాస్‌బెస్టాస్ గనుల అన్వేషణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

ఆంధ్రప్రదేశ్‌లో కడప జిల్లాలో యాస్‌బెస్టాస్ గనులను అన్వేషించటానికి ఒక కార్యక్రమాన్ని రొడీషియా, భారతీయనిపుణులు సమష్టిగా సిఫారసు చేశారు. రొడీషియా నిపుణులు యిటీవల ఈప్రాంతాన్ని దర్శించారు.

వజ్రాలత్రవ్వకానికి గనిని ఉత్పత్తి స్థాయికి తీసుకొచ్చేముందు మిల్లును యేర్పాటు చేయటము మొదలయిన పనులకు 4, 5 సంవత్సరాలు పట్టవచ్చునని దక్షిణరొడీషియాలో తమ అనుభవాన్ని ఆధారంచేసుకొని ఆ నిపుణులు తలంచారు.

ఈ అన్వేషణ కార్యక్రమ తొలి దశను భూగర్భ పరిశోధనశాఖ నిర్వహిస్తున్నది.

క్షేత్ర పరిశీలన కొరకుగాను భూగర్భపరిశోధనశాఖ యాస్‌బెస్టాస్ గని ప్రాంతాల పటాన్నొకదాన్ని తయారుచేసింది.

అటార్నీ జనరల్‌ను పిలిపించడానికి శ్రీ దేశాయి తిరస్కారం

లోకసభలో నిర్బంధ డిపాజిట్ల పథకం బిల్లు చర్చ విశేషాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

నిర్బంధ డిపాజిట్ల పథకము బిల్లు రాజ్యాంగబద్ధమేనా కాదా అన్న అంశంపై అటార్నీజనరల్‌ను రావించి స్పష్టం చేయించాలని నేడు లోకసభలో పలువురు సభ్యులు కోరగా ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయి నిరాకరించారు.

శ్రీ దేశాయి నిరాకరించడమూ, తన అధికారం వినియోగించి అటార్నీ జనరల్‌ను పిలిపించవచ్చునా లేదా అని స్పీకరు సందేహించడమూ కారణముగా శ్రీ ఎ. పి. జైన్ (కాం) అటార్నీజనరలును పిలిపించాలని ఒక ప్రతిపాదన తెచ్చారు.

ఈ ప్రతిపాదనను ఆమోదించడానికి సభకు అధికారం లేదని ఆర్థికమంత్రి అభ్యంతరం చెప్పారు. ప్రతిపాదనను పరిశీలనకు తీసుకోవచ్చునో లేదో వెంటనే చెప్పజాలనని చెప్పి స్పీకరు సభను రేపటికి వాయిదా వేశారు.

ఒక పరిస్థితిలో ఆర్థిక మంత్రి శ్రీ దేశాయి మొత్తము సభవారంతా కోరినా కూడా తాను అంగీకరించబోననీ (అటార్నీ జనరలును పిలిపించడము) ఇది చెడు సంప్రదాయమవుతుందనీ అన్నారు. అలా అన్నందుకు స్పీకర్ మంత్రిని మందలించారు.

పి.సి.సి. కార్యదర్శిగా శ్రీ కోట పున్నయ్య

హైద్రాబాదు, ఏప్రిల్ 26

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటి మూడవ కార్యదర్శిగా శ్రీ కోట పున్నయ్య (ఖమ్మం)ను పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నియమించారు. ఇతర కార్యదర్శులు శ్రీ జె. చొక్కారావు, శ్రీ పెమ్మరాజు వెంకటారావు.

బొకారాతోపాటు మరికొన్ని ఉక్కు కర్మాగారాలస్థాపన

నాల్గవ పంచవర్ష ప్రణాళిక లక్ష్యసాధనకై

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

నాలుగవ పంచవర్ష ప్రణాళికలో 18 నుండి 19 మిలియన్ టన్నుల ఉక్కుఉత్పత్తి చేయాలన్న తాత్కాలిక లక్ష్యాన్ని సాధించడానికయి బొకారా కర్మాగారాన్ని మాత్రమే కాకుండా, మరికొన్ని ఉక్కు కర్మాగారాలను కూడా ప్రభుత్వం నెలకొల్పనున్నదని ఉక్కు భారీ పరిశ్రమల ఉపమంత్రి శ్రీ పి, సి. సెఠి నేడు లోకసభలో వెల్లడించారు.

బొకారా ఉక్కు కర్మాగారంగూర్చి సభ్యులు అడిగిన ప్రశ్నలకు శ్రీ సెఠి సమాధానమిస్తూ పైవిషయం తెలిపారు.

బొకారా ఉక్కు కర్మాగారపు సాంకేతిక ఆర్థిక వివరాలను గూర్చి పరిశీలించిన అమెరికా అంతర్జాతీయ అభివృద్ధిసంస్థతో ప్రభుత్వం సంప్రదిస్తున్నదనీ, త్వరలో అట్టి రిపోర్టు విడుదల చేయగలదని భావిస్తున్నట్టు ఉపమంత్రి తెలిపారు.

బొకారా ఉక్కు కర్మాగారాన్ని అమెరికా సంస్థ ఒకటి నెలకొల్పి ప్రభుత్వం తరపున నడపగలదని అమెరికా రాయబారి ప్రొఫెసర్ గాల్‌బ్రెత్ చేసిన ప్రకటన ప్రభుత్వం దృష్టికి వచ్చిందా అని శ్రీ పి. ఆర్. చక్రవర్తి అడిగారు.

రిపోర్టు విడుదలయిన తర్వాతే ఆ ప్రకటనలోని అంశాలు పరిశీలింపబడుతాయని శ్రీ సెఠి అన్నారు.

ప్రైవేటు రంగంలో గల రెండు పెద్ద ఉక్కు కర్మాగారాల గరిష్ఠ పరిమితిలో విస్తరించుటకు ప్రభుత్వము అనుమతించడంవల్ల ప్రభుత్వ రంగములోని ఉక్కు కర్మాగారాల విస్తరణకు భంగం కలుగబోదని నేడులోకసభలో తెలుపబడింది.

వీని విస్తరణవల్ల బొకారో ఉక్కు కర్మాగార సామర్థ్యానికుగూడా ఎట్టిభంగం కలుగబోదు. ఉపమంత్రి పి. సి. సేఠి లోకసభలో ఈ సమాచారాన్ని ఇచ్చారు.

సింగపూర్ రెండవ క్యూబాగా మారగలదు

మలయా ఉపప్రధాని హెచ్చరిక

వాషింగ్టన్, ఏప్రిల్ 26

బ్రిటన్ సింగపూర్‌కు పూర్తి స్వాతంత్ర్యాన్ని ఇచ్చేట్టయితే అది కమ్యూనిస్టు పాలనలోకిపోక తప్పదని మలయాఉపప్రధాని టున్ అబ్దుల్ రజాకు తెలిపారు.

నేషనల్ ప్రెస్‌క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ రజాకు సింగపూర్‌కు పూర్తి స్వాతంత్ర్యమిచ్చిన మలయా ఉత్తరతీరంలో మరో క్యూబాను సృష్టించడమే కాగలదన్నారు. అందువల్ల ఆగస్టులో మలేసియాతోపాటు సింగపూర్ స్వాతంత్ర్యాన్ని బడయడం తగునని చెప్పారు.

అధికారభాషల బిల్లులో రెండు క్లాజులకు లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

1965 తర్వాత పార్లమెంటరీ కార్యక్రమాలు అధికార కార్యక్రమాల నిర్వహణకుగాను హిందీతో పాటు ఇంగ్లీషును కూడా వాడవచ్చునన్న ప్రతిపాదన అంశాన్ని నేడు లోకసభ ఆమోదించింది.

అధికార భాషల బిల్లులో ఇంగ్లీషును "వాడవచ్చు" అనే పదం తొలగించి "వాడబడుతుంది" అని చేర్చడముపై చాలా సేపు చర్చ జరిగిన తరువాత ఆ ప్రతిపాదన 145-20 ఓట్ల తేడాతో ఓడించబడింది.

నేడు బిల్లులోని రెండు క్లాజులనే లోకసభ ఆమోదించింది. ద్రవిడ మున్నేట్ర కజగం సభ్యులు చర్చల సమయంలో హాజరుకాలేదు.

పెళ్ళిళ్లకు పురోహితుల గిరాకీ

జమ్మూ, ఏప్రిల్ 26

నిన్న ఇక్కడొక వివాహం పూర్వాచార పద్ధతినే నిర్వహించబడింది, కాని ఒక్కటే విశేషం-పురోహితుడు మాత్రం లేడు.

నిన్న ఒక్కరోజున జమ్మూలోను పరిసరాల్లోనూ 400 వివాహాలు జరిగాయి. అందువల్ల పురోహితుల గిరాకీ ఏర్పడింది. ఒకచోట పురోహితుడు రాకపోయేసరికి పెళ్ళికి వచ్చిన వారే పాటలుపాడి ఏవో మంత్రాలు చదివి పెళ్ళి అయిందనిపించారు.

చప్రాసీలకు విద్యుత్పంకా సౌకర్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

విద్యుత్పంకా కొనేందుకు కేంద్ర ప్రభుత్వఫ్యూనులకూ, తక్కిన నాల్గవ తరగతి ఉద్యోగులకూ అప్పు యివ్వాలని కేంద్రనిర్మాణ, గృహనిర్మాణ, పునరావాసకల్పన మంత్రిత్వశాఖ నిర్ణయించింది,

విద్యుత్సౌకర్యం వుండి, ప్లగ్ పాయింటు వుండి, విద్యుత్పంకా లేకుండా వున్న యిళ్ళలో నివసించే వారికి రు. 100గాని లేదా టేబిల్ ఫాన్ అంచనాధరగాని అప్పుగా ఇచ్చి పది సమానవాయిదాలలో రాబట్టుకుంటారు.

చైనా మృత సైనికుల దేహాల సేకరణ

రోహాటక్, ఏప్రిల్ 26

వసంతకాలం ప్రవేశించి లఢక్ అక్సాచిన్ ఉన్నత ప్రాంతముందు మంచుకరగడం ప్రారంభించడంతో చైనీయులు తమ సైనికుల మృత దేహాల సేకరించడాన్ని ప్రారంభించారు.

కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహ్మద్ ఈ అంశాన్ని ఇక్కడ బహిరంగ సభలో తెలిపారు. గత అక్టోబర్‌లో చైనీయులు లఢక్ ప్రాంతంలో దాడిచేసినప్పుడు మరణించిన వారి సైనికుల దేహాలు చాలా మంచులో పూడుకొనిపోయినవి.

హయాత్‌నగర్‌లో సర్దార్ పటేల్ మండపానికి ప్రారంభోత్సవం

హయాత్‌నగర్, ఏప్రిల్ 26

హయాత్‌నగర్‌లోపంచాయత్‌సమితి ఆఫీసుకుచెందిన సర్దార్‌పటేల్ మండపానికిజిల్లాపరిషత్తుఅధ్యక్షుడుశ్రీయం. భోజిరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. సర్దార్‌పటేల్ కొనసాగించిన క్రమశిక్షణాయుత జీవితవివరాలను ఆయన వివరించారు. ప్రజలు ఆయన్ని ఆదర్శముగా తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హయాత్‌నగర్ పంచాయతి సమితి ఉపాధ్యక్షుడు శ్రీ టి.రామయ్య కృతజ్ఞతలు తెలిపారు.

ఇప్పుడ్లో కొలంబో రాజ్యాలు కలువవు

కలకత్తాలో అలీసబ్రీ వివరణ: నెహ్రూతో చర్చలకై ఢిల్లీచేరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

ఐక్యఅరబ్ రిపబ్లిక్ ప్రధాని అలీసబ్రీ హాంగ్ కాంగ్‌నుండి బైలుదేరి కలకత్తా మీదుగా ఈరాత్రి ఢిల్లీ చేరాడు. సబ్రీ ఢిల్లీలో రెండుదినాలుండి ప్రధాని శ్రీ నెహ్రూతో చర్చలు జరిపిన అనంతరము నేరుగా కెయిరో వెళ్ళిపోతాడు. నేడు అలీసబ్రీ కలకత్తాలో ఆగినప్పుడు విలేఖరుల ప్రశ్నలకు జవాబిస్తూ ఇప్పట్లో కొలంబో రాజ్యాల సమావేశము ఏమీ తలపెట్టబడలేదన్నాడు.

కొలంబో ప్రతిపాదనల్ని గురించి చైనా ప్రధాని చౌ ఎన్ లై కావించిన వ్యాఖ్యపై విలేఖరులు ప్రశ్నించగా-కలకత్తాలో- అలీసబ్రీ కొలంబో ప్రతిపాదనలు తీర్చవంటివికావనీ అవే తీర్చవంటివైతే కొలంబో రాజ్యాలు అంతర్జాతీయ ట్రిబ్యునల్ వంటి దవుతుందనీ చైనా ప్రధాని అన్నాడని వివరించాడు. కొలంబో ప్రతిపాదనల్లో మార్పేమీ లేదనీ ఉభయదేశాలూ సంప్రదింపులకు పూనుకోవాలన్నది ప్రధాన ప్రతిపాదన అనీ ఎలా సంప్రదింపులకు పూనుకొనేది ఉభయ రాజ్యాలూ నిర్ణయించుకోవాలనీ అలీసబ్రీ అన్నాడు.

సింహళం నుండి మరో ప్రతినిధి వర్గాన్ని పేకింగ్ పంపే ప్రతిపాదన తనకు తెలియదనీ తాను కూడా కొలంబో వెళ్ళడము లేదనీ కెయిరోకే వెళ్తాననీ ఒక ప్రశ్నకాయన జవాబిచ్చాడు.

నిన్న అలహాబాద్ వెళ్ళిన ప్రధాని శ్రీ నెహ్రూ కూడా యీవేళ ఢిల్లీకి తిరిగి వచ్చారు.

తన పేకింగ్ చర్చల సరళిని గురించి విలేఖరులు వేసిన ప్రశ్నలకు అలీసబ్రీ జవాబిస్తూ ప్రధాని నెహ్రూతో మంతనాలు జరిపిన తర్వాతగాని తానేమీ తెలుపజాలనన్నాడు.

విమానాశ్రయంలో అలీసబ్రీకి ప్రధాని శ్రీ నెహ్రూ కేంద్ర మంత్రులు స్వాగతమిచ్చారు. రేపు ఉదయమే నెహ్రూ - సబ్రీ మంతనాలు మొదలవుతాయి. అలీసబ్రీ రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ, ఉపరాష్ట్రపతి డా॥ జాకిర్ హుస్సేన్‌లకు కూడా కలుస్తారు. ఆదివారం ఉదయమే బైలుదేరి కెయిరో వెళ్తాడు.

సీనియర్ ఇంజనీరింగ్ విద్యార్థులకు సైన్యంలో తాత్కాలిక కమిషన్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

ప్రస్తుతఅత్యవసరపరిస్థితిలో భారత ప్రభుత్వం విశ్వవిద్యాలయ ప్రవేశ పథకాన్ని ప్రవేశపెట్టాలని నిశ్చయించిందని రక్షణమంత్రిత్వశాఖ ఒకప్రకటనలో తెలిపింది. నిర్ణీత సాంకేతిక విద్యార్హతలను యిచ్చే ఇంజనీరింగ్ సంబంధ డిగ్రీకోర్సులోగానీ లేదా, డిప్లమా కోర్సులోగానీ ఆఖరు సంవత్సరంగానీ లేదా ఆఖరేడుకు ముందుసంవత్సరగా నిచదువుతున్న అభ్యర్థులకు ఈ పథకంక్రింద ఇంజనీర్సు దళం,సిగ్నల్స్,ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఇంజనీర్స్ దళాలలో కొద్ది కాలపు రిగ్యులర్ కమిషన్లు మంజూరు చేస్తారు.

ఆర్మీ హెడ్‌క్వార్టర్సుచే పంపబడే గవు జట్టు మొదట్లో విద్యార్థులను ఎన్నికచేస్తాయి. ఎన్నికైనవారిని సర్విస్ ఎన్నిక బోర్డులు ఇంటర్వ్యూ చేస్తాయి. వారికి వైద్య పరీక్ష జరుపుతారు. ఆఫీసర్ ట్రెయినింగ్ యూనిట్ల (ఎన్.సి.సి.) లో కేడెట్లు అయిన ఆఖరి సంవత్సరం విద్యార్థులు భారతీయ సైనిక పరిషత్తులో 1963 జులై కోర్సుకు ముందుడిగ్రీ, లేదా, డిప్లమా పరీక్షలకు హాజరవుతుంటేవారికి సర్విస్ ఎన్నికబోర్డు ఇంటర్వ్యూ వుండదు. కొద్దికాలపు తాత్కాలిక కమిషన్ మంజూరు చేసిన వారికి 2వ లెఫ్టినెంట్ జీతం యిస్తారు. వారికి మిగతా సౌకర్యాలు అలవెన్సులు ఉండవు.

బియ్యం-గోధుమ ధరలకు మద్దతు

ప్రభుత్వం కొనసాగింపగలదని శ్రీ ఎస్.కె. పాటిల్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

మూడవ ప్రణాళిక యొక్క మిగతా కాలంలో గూడా బియ్యం,గోధుమ ధరలు పడిపోకుండా ప్రభుత్వం మద్దతు ఇవ్వగలదని వ్యవసాయ ఆహారశాఖల మంత్రి శ్రీ ఎస్.కె. పాటిల్ నేడు లోకసభలో తెలిపారు.

ధరలు అతిగా పడిపోవడంవల్ల రైతులకు నష్టంకలుగకుండా ఉండుటకై ప్రభుత్వం ఇట్టి విధానాన్ని అనుసరిస్తున్నదని ఈ విధంగా ధాన్యం నిలువలు పెరగగలవని గోధుమ బియ్యం సేకరణ ధరల గూడా ప్రభుత్వం పెంచగలదని శ్రీ పాటిల్ తెలిపారు. దాదాపుఅన్నిప్రాంతాలలో బియ్యం సేకరణ ధరలు పెంచబడినవని, ఈ హెచ్చింపు క్వింటల్‌కు 67 నయాపైసలు రు. 2.68 పైసలవరకు చేయబడింది.

ఉత్పత్తిచేయబడు ప్రాంతములందు నిర్ణీత మార్కెట్లలో ప్రభుత్వం క్వింటల్ రు.87,50 చొప్పున తెల్ల గోధుమను కొనగలదు. మద్రాస్, ఆంధ్రప్రదేశ్‌లలో బియ్యంకొనుగోలు ధరలు మణుగు రు.16నుండి రు.22.50 వరకు ఉన్నాయి. మైసూర్‌లో రు. 15.50 నుండి మధ్యప్రదేశ్‌లో రు.17 రు. 29 25 పంజాబ్‌లో రు.16 నుండి 25.50 23.50 ఉత్తరప్రదేశ్‌లో రు. 16.70నుండి 19.70.

ప్రభుత్వం త్వరలో జొన్నలకు గూడా కనీసధరల నిర్ణయించగలదని శ్రీ పాటిల్ చెప్పారు.

ఉత్పత్తి హెచ్చింపునకు విస్తృత కృషి

కలకత్తా, ఏప్రిల్ 26

దేశ వ్యాప్తంగా ఉత్పత్తి ఉద్యమాన్ని తీవ్రతరం చేయవలసిన సమయమిదని జాతీయ ఉత్పత్తి సమితి చైర్‌మెన్ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ ఇక్కడ తెలిపారు. కేవలం విద్వత్ గోష్ఠులు చర్చలు జరుపడమేకాక ఆచరణరీత్యాఫలితాల సాధించడానికి తగు చర్యల తీసుకోవాలని వీరు కోరారు.

కలకత్తా ఉత్పత్తి సమితి వీరికిఇచ్చిన సన్మానంలో మాట్లాడుతూ జాతీయ ఉత్పత్తి సమితి కార్యక్రమాలు సంతృప్తి కరంగా ఉన్నాయన్నారు. ఈ సంస్థ ఉత్పత్తి సమస్యల ఆచరణ రీత్యా పరిష్కరిస్తున్నదన్నారు.

ఎక్కువ కాలము ప్రధానిగా ఉండదలవడము లేదు

సోవియటు ప్రధాని కృశ్చేవ్ ప్రకటన

మాస్కో, ఏప్రిల్ 26

తమ ప్రస్తుత వయస్సు 69 సంవత్సరాలని తాము ఎల్లకాలము ప్రస్తుత పదవిని అంటిపెట్టుకో ఉండజాలమని సోవియటు ప్రధాని కృశ్చేవ్ రష్యన్ వర్కర్ల సమావేశములో తెలిపినటుల సోవియటు వార్తాసంస్థ "టాస్" తెల్పుచున్నది.

క్రెమ్లిన్‌లో మొన్న రష్యన్ పరిశ్రమలు మరియు నిర్మాణ కార్మికుల ఫెడరేషన్ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రజలకు నాయకులు తప్పని సరిగా అవసరమన్నారు. సోవియటు ప్రజలకు కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీయే సిసలయిన విశ్వసింపదగిన నాయకత్వమని కృశ్చేవ్ చెప్పాడట.

డబ్బు పైరవీ, చోరవ

ఈమూడు ఉన్నవారే లాభపడుతున్నారని విమర్శ

పాట్నా, ఏప్రిల్ 26

"నేటి పరిపాలనలో ఏమైనాపనులు కావాలంటే డబ్బుపైరవీ చేసుకొనే శక్తి కావాలి. ఈమూడు శక్తులు కాని ఇందులో ఏ కొన్నిగాని ఉన్నవారేమన ప్రణాళికలవల్ల ప్రయోజనాన్ని పొందగలుగుతున్నారు" అని బిహార్ శాసన సభలో కమ్యూనిస్టు గ్రూపు నాయకుడు సునీల్ ముఖర్జీ ఆరోపించారు.

బిహార్ రాష్ట్ర మూడవ ప్రణాళికప్రగతిపై మాట్లాడుతూ శ్రీముఖర్జీ ధనికులు బీదలమధ్య వ్యత్యాసాన్ని నిర్మూలించడంలో ప్రణాళికలు విఫలమైనాయన్నారు. నీనివల్లలాభ పడింది ఏ కొద్ది మంది మాత్రమే.

కేంద్రమంత్రి మాలవీయను తొలగించాలి

వివిధ ప్రతిపక్షాల అభ్యర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

జనసంఘం సోషలిస్టుపార్టీ, స్వతంత్ర ఫార్వర్డు బ్లాకు ఢిల్లీశాఖల నాయకులు నిన్న ఇక్కడ బహిరంగసభను జరిపి కేంద్ర మంత్రిమండలి నుండి కె. డి. మాలవీయను తొలగించాలని రాష్ట్రపతి ఆతనిపై చేయబడిన ఆరోపణ న్యాయ విచారణకు ఉత్తర్వు చేయాలని కోరారు.

మాలవీయ తన మంత్రాంగపు పరిధి క్రిందవచ్చు ఒక సంస్థనుండి విరాళాన్ని సేకరించి తమ అధికారాన్ని దుర్వినియోగం చేశారనడం బహిరంగసత్యం. అతను అట్టి విరాళాన్ని సేకరించినటుల ఒప్పుకున్నాడు గూడా.

ఉన్నతస్థాయిలో గల అవినీతిని ఇట్టి కేసుల వదలిపెట్టిన నిర్మూలించుట సాధ్యపడదని ఈ సమావేశంలో ఆమోదింపబడిన తీర్మానంలో పేర్కొనబడినది.

బ్రిజ్‌మోహన్ తూఫాన్ (పి. ఎస్. పి.) ప్రభుత్వం ఇట్టి కేసుల విచారిం పనిచో నైతికస్థాయి ప్రభుత్వంపై విశ్వాసం తగ్గగలదన్నారు.

సర్‌సిల్క్, సిర్పూర్ సంస్థల మేనేజ్‌మెంటు ఉద్యోగులమధ్య రాజీ

హైదరాబాద్, ఏప్రిల్ 26

సర్‌సిల్క్, సిర్పూర్ సంస్థల మేనేజ్‌మెంటు, ఆయా సంస్థల ఉద్యోగుల సంఘాలమధ్యగల కొన్ని ప్రధానవివాదాలు పరిష్కారమైనాయనిసిర్పూర్, సర్‌సిల్క్ ఉద్యోగుల సంఘాల ప్రెసిడెంట్ శ్రీ జి. సంజీవరెడ్డి నేడిక్కడ విలేఖరులకు చెప్పారు.

నగరంలో యువతిని బాధించిన వ్యక్తి అరెస్టు

హైదరాబాద్, ఏప్రిల్ 26

ఒకబస్సుస్టాండ్ వద్ద 20ఏళ్ల వయస్సుగల ఆంగ్లో-ఇండియన్ యువతిని బాధించినాడన్న కారణముగా కాచిగూడా పోలీసులు పెద్దయ్య అను ఆతన్ని అరెస్టు చేశారు.

అమ్మకమునకు

ఒక డీసెల్ ఇంజన్ 5 నుండి 7 H. P. మరియు ఒక 6. 5 ఎల్ క్ట్రిక్ మోటార్ 3 ఫేస్‌ది రెండు ఇంగ్లీషు తయారి మంచి స్థితిలోవున్న కొత్తని.

సంప్రదించండి:

కె. అసదుల్లాఖాన్
రాక్‌క్లిఫ్ జాబ్లి హిల్స్
హైదరాబాద్.

శోభకృత్ సం॥ వైశాఖ శు॥ చవితి
ప-12-20 మృగశిర రా 9-58
ఉ శే వ 6-20 వరకు
(శాలివాహన శకము: 7-2-1885)
27-4-63 శనివారము

"వనితకుఁ బురుషునకుం
దన తనయంతన రూ
పొకం డొదవఁ జేయఁ
గ వి న్న ను వు గలుగ
దొండొరువుల నె న
యు టఁ గా ని శ్రు తి
మ త ము ని ట్ల
మహాత్మా."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

27 ఏప్రిల్ 1963
శని వారము

ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ

—(o)—

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ గడచిన కొద్ది సంవత్సరాల కాలములో నిర్వహించిన వివిధ కార్యక్రమాల వివరాలు అకాడమీ వార్షిక సర్వసభ్య సమావేశము సందర్భమున ప్రతికలలో ప్రకటితమైనవి. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ స్థాపన 1957 ఆగస్టు నెలలో జరిగినది; నేటికి అకాడమీకి యింకను ఆరు సంవత్సరాలు గూడ పూర్తిగ నిండలేదు. ఇంత స్వల్పకాలములోనే ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ బృహత్తరమైన కార్యక్రమాలను నిర్వహించినదనియు, ఉత్కృష్టమైన భాషా విషయక పథకాలను రూపొందించినదనియు అకాడమీ కార్యక్రమాల వివరాలను పరిశీలించినచో తెలియగలదు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారము సాహిత్య అకాడమీ రూపుదాల్చినది; కాని అకాడమీ స్వయం పరిపాలనాయుతమైన స్వతంత్ర సంస్థ. ఆంధ్ర భాషా వాఙ్మయాల అభివృద్ధి, అందుకు అనుగుణముగ సాహితీవేత్తలలో పరస్పర సహకారమును పెంపొందించుట మరియు ఆంధ్ర భాషకు ప్రామాణికమైన వ్యాకరణమును, నిఘంటువును సిద్ధము చేయుటకు వీలుగ పరిశోధన కృషిని జరుపుట అకాడమీయొక్క ప్రధానమైన ఆశయములు.

ఈ ఆశయములకు అనుగుణముగ అకాడమీ గడచిన ఆరు సంవత్సరాలయందు వివిధ కార్యక్రమాలను నిర్వహించినది. జానపద వాఙ్మయమును, మాండలికాలను పరిశీలించు కృషి ప్రోత్సహించబడినది; సామెతలు నుడికారాలు ఒకచోట క్రోడీకరించబడి ప్రకటించబడినవి. అకాడమీ కార్యక్రమాల మొదటి దశయందు సామెతలు, నుడికారాలతో పాటుగ నన్నయ పదప్రయోగ కోశము, వ్యవసాయ వృత్తి పద కోశము సిద్ధమయినవి. రెండవ దశయందు సూక్తిసుధాకరము, ధాతు నిఘంటువు, దేశ భాషల సాహిత్య చరిత్రములు, బ్రౌన్ జీవిత చరిత్ర, ప్రాచీనాంధ్ర చారితక భూగోళము ముఖ్యమైన ప్రచురణములు. తిక్కన, శ్రీనాథ పద ప్రయోగ కోశములు పని చురుకుగా జరుగుచున్నది. చేనేత వృత్తి పద కోశము, మెకంజీ కైఫీయతుల యెత్తి వ్రాత కార్యక్రమాలు పూర్తి కానున్న వి. ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ చేపట్టిన బృహత్తర కార్యక్రమాలయందు ఆంధ్రావళికి యెక్కువ మోదమును కలిగించగల పథకము పోతన మహాకవి విరచితమైన ఆంధ్ర మహాభాగవత ప్రకటనకు సంబంధించినది. వివిధ పాఠాంతరములను పరిశీలించి ప్రామాణికమైన ఆంధ్ర భాగవతప్రతిని అకాడమీ దాదాపుగ సిద్ధపరచినది; యిది మిక్కిలి ప్రశంసనీయమైన కృషియని చెప్పక తప్పదు. ప్రామాణిక ఆంధ్ర భారత ప్రచురణకు గూడ అకాడమీ పూనుకొనుట బాగుండగలదు

అకాడమీ కార్యక్రమాలలో ఉర్దూ భాషకును తగిన ప్రాధాన్యత లభ్యమగుచున్నది. పరిశోధనాత్మక ప్రచురణముల వరకే తన కార్యక్రమాలను పరిమితపరచుకొనక అకాడమీ ప్రతి సంవత్సరము పుస్తక రచన పోటీలను నిర్వహించి బహుమానములను యిచ్చుచున్నది; టాగోరు, గురజాడవంటి మహాకవుల సంస్మరణ కార్యక్రమాలయందు సాహిత్య అకాడమీ ప్రముఖ పాత్ర నిర్వహించినది. బహుశః మన దేశములో మరే రాష్ట్రములోను సాహిత్య అకాడమీ మన రాష్ట్ర సాహిత్య అకాడమీ జరిపినంత కృషిని జరుపలేదేమో! ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ యితరులకు ఆదర్శప్రాయము, మన రాష్ట్రానికి గర్వకారణము కాగడానికి కారణము శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి అమూల్యమైన నాయకత్వము తప్ప వేరు కాదు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అకాడమీ అధ్యక్షులకు, సభ్యులకు యితర కార్యకర్తలకు మా అభినందనలను తెలుపుచున్నాము.

ప్రజోపయోగకర సర్వీసులు

హైదరాబాదు, ఏప్రిల్ 26

పారిశ్రామిక వివాదాల చట్టం వర్తింపజేసే నిమిత్తం రాష్ట్రంలోని ఆసుపత్రులు, డిస్పెన్సరీలలోని సర్వీసులు 1963 మే 2వతేదీనుంచి మరొక 6 నెలల వరకు ప్రజోపయోగకర సర్వీసుగా వుంటుందని ప్రభుత్వము ప్రకటించింది.

పారిశ్రామిక వివాదాల చట్టం వర్తింపజేసే నిమిత్తం రాష్ట్రములోని చక్కెర పరిశ్రమ 1963 మే 1వ తేదీ నుంచి మరొక ఆరు నెలల వరకు ప్రజోపయోగకర సర్వీసుగా వుంటుందనికూడా ప్రభుత్వం ప్రకటించింది.

కువైత్‌కు సమితిలో సభ్యత్వం

వచ్చేవారం భద్రతా మండలిచే నిర్ణయం

న్యూయార్కు, ఏప్రిల్ 26

వచ్చేవారము జరుగనున్న భద్రతా మండలి సమావేశంలో కువైత్‌కు ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వంఇచ్చే విషయమై నిర్ణయం తీసుకోబడుతుంది. కువైత్ మే నెల మధ్యలో జరుగనున్న జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశములో సమితి సభ్యదేశంగా స్వీకరింపబడుతుందని విశ్వసనీయంగా తెలుస్తున్నది. కువైత్ చేర్చుకొనబడినచో సమితి సభ్యరాజ్యాల సంఖ్య 111కు పెరుగుతుంది.

చస్టర్ బౌల్స్ పదవీ స్వీకారం

జులై 15వ తేదీన సంభవం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

భారతదేశంలో యు. ఎస్. రాయబారిగా పదవిని స్వీకరించుటకయి భారతరాజధానికి చస్టర్ బౌల్స్ జులై 15వ తేదీన రాగలరు.

ప్రస్తుత యు. ఎస్. రాయబారి ప్రొఫెసర్ గాల్‌బ్రెత్ జులై నెలలో యుపైదెడు స్టేట్సుకు బయలుదేరుతున్నారు. అక్కడ వీరు హార్వర్డు విశ్వవిద్యాలయంలో ఎకనామిక్సు ప్రొఫెసర్ పదవిని స్వీకరింపగలరు.



రాష్ట్ర సమాచారమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రభుత్వ టీచర్ల శిక్షణ కళాశాల హిందీవిభాగం వార్షికోత్సవంలో 22 వ తేదీన ప్రసంగించినప్పటిచిత్రం

ఇండో-పాక్ చర్చల వల్ల కాశ్మీర్ స్థితిలో మార్పుండదు

కాశ్మీర్ ప్రధాని బక్షిగులాం మహ్మద్ ప్రకటన

శ్రీనగర్, ఏప్రిల్ 26

కాశ్మీర్ తదితర అనుబంధ అంశాలపై ఇండియా-పాకిస్తాన్‌లమధ్య ప్రస్తుతము జరిగే సంప్రదింపులవల్ల కాశ్మీరుకు సంబంధించి నంతవరకు ఎట్టి మార్పు ఉండబోదని కాశ్మీరు ప్రధాని బక్షీగులాం మహమ్మదు తెలిపారు.

ఇక్కడ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిస్తూ బక్షీగులాం మహమ్మద్ ఇప్పటి వరకు ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య ఐదుమార్లు చర్చలు జరిగాయని మరో ఆరుమార్లు ఇట్టి చర్చలు జరిగినా కాశ్మీరు పరిస్థితిలో గొప్ప మార్పు రాబోదని తమకు పూర్తి విశ్వాసం కలదని అన్నారు. కాశ్మీరు ఇప్పుడు ఇకముందు గూడా భారతదేశంలో అంతర్భాగమే. ఈ పరిస్థితిని ఎట్టి బలవత్తరమైన రాజ్యము గూడా మార్చలేదు, అని ప్రకటించారు వీరు.

కాశ్మీరునుగూర్చి పాకిస్తాన్ నాయకులు పగటికల కంటున్నారు. యెట్టి వర్గాలనుండి ఒత్తిడులు వచ్చినాసరే భారతదేశం లొంగిపోయి కాశ్మీరులోని కొంత భూభాగం పాకిస్తానుకు ఇవ్వడంకల్ల.

"భారతదేశం ఈ సంప్రదింపులలో పాల్గొంటున్నదంటే మన వాదనలో బలహీనత ఉన్నదనికాదు, మనస్థితి బలంగానే ఉన్నది. కాశ్మీరు కేవలము భూభాగంకాదు, అది భారతదేశానికి సంబంధించినంతవరకు ఒక సిద్ధాంతం. మన ప్రజాస్వామ్యానికి లౌకిక తత్వానికి ప్రతిబింబం" అని అన్నారాయన. ప్రజలు ప్రభుత్వ విధానాలలోపూర్తి విశ్వాసాన్నికల్గి ఉండాలని కోరారు. భారతదేశము ఆర్థిక పారిశ్రామిక శాస్త్రీయ సాంకేతిక రంగాలలోచాలా అభివృద్ధిని సాధించింది. చైనా చాలెంజిని ఎదుర్కొనడానికి ఈప్రగతిస్థాయిని ఇంకా పెంపొందించాలి.

భారతదేశానికి చైనా ఆక్షేపణ

పెకింగ్, ఏప్రిలు 26

భారతదేశంలోని చైనా జాతీయులు అధికంగా ప్రాసిక్యూట్ చేయబడుతున్నారని భారత ప్రభుత్వానికి చైనా ఆక్షేపణను తెలిపింది. భారతప్రభుత్వం చైనాకు పట్టుబడిన భారత సైనికులతో తమదేశంలోని చైనా జాతీయులను పోల్చుతున్నదని కాని వాస్తవంలో ఈ ఉభయుల ప్రతిపత్తి వేరని ఈ ఆక్షేపణపత్రములో చైనా తెలిపింది. ఈ ఆక్షేపణపత్రము పెకింగ్‌లోని భారత రాయబారాలయానికి అందచేయబడింది.

గిరిజన పరిశోధకసంస్థ

తొలిసారిగాశిక్షణకోర్సునిరహణ

హైద్రాబాదు, ఏప్రిల్ 26

ఎక్సైజు మద్యనిషేధం, సాంఘిక సంక్షేమ శాఖలమంత్రి శ్రీ యం.ఆర్. అప్పారావుగారు ప్రారంభోత్సవము చేసిన హైద్రాబాదు గిరిజన సాంస్కృతిక, శిక్షణసంస్థ, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకొరకు 1963 ఏప్రిల్ 8 వ తేదీనుంచి ఏప్రిల్ 22 వ తేదీవరకు తొలిసారిగా స్వల్పకాలిక ఓరియన్‌టేషన్ శిక్షణ కోర్సును నిర్వహించింది.

ఈ శిక్షణకొరకు విద్యా (సాంఘిక సంక్షేమ) శాఖ, పెక్రటేరియట్, సాంఘిక సంక్షేమం, వ్యవసాయము సహకారం మహిళాసంక్షేమం, అడవుల సాంకేతిక విద్య, ఆర్థిశాఖలు అభ్యర్థులను డిప్యూట్ చేశాయి.

శిక్షణకాలంలో వివిధ శాఖాధికారులు 40 ఉపన్యాసాలు, 12 విస్తృత ఉపన్యాసాలు యిచ్చారు. అంతేగాక శిక్షణపొందినవారు "బంజారాహిల్స్" అప్జల్‌సాగర్ కాలనీలోని వడ్డాణ నివాసస్థానాన్ని"గూర్చి ఆర్థిక సాంఘిక పరిశీలనకూడా చేశారు.

గిరిజనులచట్టాలు,వారిఆర్థికపరిస్థితి, రెవిన్యూశిస్తు పద్ధతులనుగూర్చి సవ్యముగా అర్థంచేసుకోవాలని శిక్షణ కోర్సుకాలంలో శిక్షణ పొందినవారికి తెలియజేయడమైంది. కార్యనిర్వహణపైనా, పరిపాలనా వ్యవహారాలపైనా వీటి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కనుక గిరిజనుల ఆచార వ్యవహారాల్ని అవగాహన చేసుకొన్నట్లయితే శిక్షణ పొందినవారు తాము నిర్వహించవలసిన విధులస్వభావాన్ని తెలుసుకోవడమేకాక కర్తవ్యలూ నిర్వహణకు సంబంధించిన సమస్యల్ని పరిష్కరించడానికికూడా వీలు కలుగుతుంది.

శిక్షణముగింపురోజున అంటే 1963 ఏప్రిల్ 22వ తేదీన సాంఘిక సంక్షేమ శాఖా డైరెక్టరు శ్రీ యం.బి. రాజారావు ఐ. ఎ. యస్. అధ్యక్షతన ఒక గోష్ఠి జరిగింది. గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణసంస్థ డైరెక్టరు శ్రీ పి. కమలామనోహరరావు గోష్ఠిని ఆరంభించారు. ఈ సంస్థ ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. ప్రతాప్ శిక్షణ కార్యక్రమాన్నిగూర్చి నివేదిక చదివారు.

భారత రైల్వేలకు ఉక్కుసామగ్రి తెస్తున్న నౌక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

భారత రైల్వేలకయి 3888టన్నుల ఉక్కును తీసుకొనివస్తున్న అమెరికన్ నౌక పోర్టుసెర్ వద్ద దాని నౌకా బృందం సమ్మె చేస్తున్నందువల్ల ఆగిపోవడంపై ఏర్పడిన పరిస్థితిని కనిపెట్టుతూ ఉండవలసినదిగా కైరోలోని భారత రాయబార కార్యాలయానికి ఆదేశమివ్వబడినది.

మహేశ్వర్ నాయక్ వేసినప్రశ్నకు సమాధానముగా ఈ సమాచారాన్ని సరఫరా మంత్రి కె. ఎల్. హతి ఇచ్చారు.

ఆదిలాబాద్‌లో 33 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి యంత్రం ఏర్పాటు

విద్యుచ్ఛక్తిబోర్డు అధ్యక్షులు శ్రీ జె.వి. వెల్లడి

ఆదిలాబాద్, ఏప్రిల్ 26

ఆదిలాబాద్‌లో ఏప్రిల్ 22వతేదీన ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ జె.వి. నరసింగరావుకు సన్మానం జరిగింది. అదిలాబాదు పురపాలక సంఘంకూడా పౌరసన్మానం చేసింది. ఈ సందర్భంలో మాట్లాడుతూ ద్వితీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో తెలంగాణాలో 510 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాచేయడం జరిగిందని శ్రీ నరసింగరావు అన్నారు. త్వరలో ఆదిలాబాదులో 33కిలోవాట్ల విద్యుచ్ఛక్తి యంత్రం ఏర్పాటు కానున్నదని ఆయన తెలిపారు.

సహకారంపై చేసే ఖర్చు బూడిదలో పోసిన పన్నీరే

పిల్లాంగ్, ఏప్రిల్ 26

"సహకార శాఖ ఆచరణ రూపంలోకన్న పైన్ బోర్డులపైనే కొట్టవచ్చేటట్టు పేర్కొనబడిఉందని కేంద్రసహకార శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డె విమర్శించారు. ఆయన ఇలా అన్నారు. డబ్బుతోసహా ప్రభుత్వంనుండి లభ్యమవుతున్న సహాయమంతా ఈ సహకారాల కోసం దుర్వినియోగమవుతున్నది.

ప్రస్తుత పరిస్థితిలో శివాజీ జీవితం మనకు ప్రోత్సాహకరం

రక్షణమంత్రి శ్రీ చవ్వన్ ఉద్ఘాటన

బీర్, ఏప్రిల్ 26

చైనా దురాక్రమణసల్పిన నేటితరుణములో ఛత్రపతి శివాజీ జీవితము మార్గదర్శకం అవుతుందని స్వాతంత్ర్య పరిరక్షణకై ప్రజలను ఉత్తేజితులను చేయగలదని రక్షణమంత్రి శ్రీ వై.బి. చవాన్ నిన్న ఇక్కడ అన్నారు.

ఆత్మగౌరవంతో జీవితాన్ని కొనసాగించాలని శివాజీ నేర్పిన పాఠాలలో ఒకటనీ, ఆయన కేవలం మహారాష్ట్రానేకాకుండా మొత్తం దేశానికే ఆయన నాయకుడుగా ఉండినాడని ఆయన అన్నారు.

ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ శ్రీ చవాన్ పై విధంగా అన్నారు. ఇక్కడ ప్రతిష్ఠాపితమైన ఈ విగ్రహం బీర్‌పట్టణానికి అందము చేకూర్చడమేకాకుండా, నిరాశానిస్పృహలు, పిరికితనం వహించకుండా ప్రజలను అనుక్షణం హెచ్చరికచేస్తూఉండగలదని రక్షణమంత్రి అన్నారు.

ఐదులక్షల రూపాయలచెక్కు, 190 పౌండ్ల వెండి జాతీయరక్షణనిధి విరాళముగా రక్షణ మంత్రికి సమర్పించబడింది.

కోపెన్‌హాగెన్‌కు భారతదేశంపై పుస్తకాల బహూకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

డెన్మార్కులోని భారతరాయబారి శ్రీ కె. ఎం. కన్నంపిళ్ళై, కోపెన్‌హాగెన్‌లోని రాష్ట్ర, విశ్వవిద్యాలయ లైబ్రెరికి భారతదేశంపై కొన్ని పుస్తకాలను 1963 ఏప్రిల్ 21 న బహూకరించారు.

రూర్కేలా ఉక్కు కర్మాగార విస్తరణ

పశ్చిమ జర్మనీనుండి 400 మిలియన్ మార్కుల ఋణ ఒప్పందంపై సంతకాలు

బాన్, ఏప్రిల్ 26

రూర్కేలా ఉక్కు కర్మాగార విస్తరణ నిమిత్తం పశ్చిమ జర్మనీ ప్రభుత్వం 400 మిలియన్ మార్కుల ధనాన్ని ఇవ్వడానికి అంగీకరించిన ఒప్పందంమీద నిన్న ఉదయం భారత పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, పశ్చిమ జర్మనీ ఆర్థిక మంత్రి లుడ్వింగ్ వరాల్డు సంతకాలు చేశారు.

పశ్చిమ జర్మనీ ఇచ్చే ధనం వినియోగించి 10 లక్షల టన్నుల ప్రస్తుత శక్తిగల రూర్కేలా ప్లాంటును 1.8 మిలియన్ టన్నుల శక్తి పెంచుతారు. ఈ ఉక్కు కర్మాగారానికై 1958 లో 660 మిలియన్ మార్కులు, 1961లో 50 మిలియన్ మార్కుల ఋణాన్ని పశ్చిమ జర్మనీ యిచ్చింది.

మునుపు యిచ్చిన 61.4 మిలియన్ మార్కుల ఋణానికి సంబంధించిన స్థిరీకరణ ఒప్పందంమీద, ఇతర భారత పథకాలకై 82 మిలియన్ మార్కుల సహాయం అందజేసే మరో ఒప్పందంమీద కూడా శ్రీ సి. సుబ్రహ్మణ్యం సంతకాలు చేశారు. ఉభయదేశాల స్నేహ సంబంధాలనాయన ప్రస్తుతించారు.

సోమవారంనాడు ఇక్కడకు వచ్చిన శ్రీ సుబ్రహ్మణ్యం పశ్చిమ జర్మనీ నాయకుల్ని కలుసుకొని చర్చలు ముగిసిన అనంతరం ఆదివారం నాడు ఇండియాకు బైలుదేరుతారు.

ప్రాథమిక విద్యా కార్యక్రమం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలకు అనుగుణముగా ఇంతవరకు ఏ రాష్ట్రం కూడా తమ ప్రాథమిక విద్యకు సంబంధించిన దశలవారీ కార్యక్రమంలో ఎటువంటి మార్పుగానీ చేయ్యలేదు. ఈ దశలవారీ కార్యక్రమంలో ఏవైనా మార్పులు అవసరమా కాదా అన్న విషయం ఆయా రాష్ట్రాలకు తృతీయ ప్రణాళికలో మిగిలిన సంవత్సరాలకుగాను ప్రాథమిక విద్య నిమిత్తం అందుబాటులో ఉన్న నిధులపై ఆధారపడి ఉంటుంది, ఈ విషయాలను రాజ్యసభలో శ్రీ పైరాగి ద్వివేది అడిగిన ఒక ప్రశ్నకు లిఖితంగా సమాధానం ఇస్తూ కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి తెలియ చేశారు.

వైజ్ఞానిక ప్రగతి

భూమి ఉపరి భాగ పరిశీలన

భూగోళాన్ని సర్వేచేయడం చాలా చిక్కులతోను శ్రమతోను కూడినపని. ఒక ప్రదేశపు ఎత్తును నిర్ణయించడానికి భూగోళ శాస్త్రజ్ఞులు రకరకాల పద్ధతులను అవలంబించారు. దాని పరిసరాలలో వున్న ఇతర ప్రదేశాలతో సరిపోల్చి దాని ఎత్తును కొలవడం; గురుత్వాకర్షణ శక్తి యొక్క బలాన్ని, పరిమాణాన్ని కొలవడం మొదలైన పద్ధతులను ఉపయోగిస్తారు వాటి ద్వారా వచ్చిన కొలతలన్నీ సమానముగా వుండాలి- అప్పుడే అది సరిగ్గా వున్నట్టు. కాని ఈ ఫలితాలు నిజానికి ఒక దాని కొకటి సరిపోవడం లేదు. అందుచేత ఆ ప్రదేశపు ఎత్తు ఇంచుమించుగాను. దామాషాను బట్టి మాత్రమే నిర్ణయించ బడుతోంది. ఇటువంటి వ్యత్యాసాలు రాకుండా చూచుకోడానికి, సోవియట్ యూనియన్ విజ్ఞాన పరిషత్ సభ్యుడుమైకేల్ మోలోడెన్‌స్కీ తయారు చేసిన ఈ క్ష్వేషను మొట్టమొదటిది. అది అన్ని సందర్భాలలోను సరియైన సమాధానాన్ని ఇస్తోంది. ప్రస్తుతానికి ఇతని ఈక్ష్వేషనునే సోవియట్ భూగోళ పరిశీలకులు విరివిగా ఉపయోగిస్తున్నారు.

భూమిని గురించి మోలోడెన్‌స్కీ కనిపెట్టిన గణిత సూత్రాలు మరికొన్ని కూడ వున్నాయి.

అవి భూమి యొక్క దైనిక భ్రమణానికి చంద్రుని యొక్క, సూర్యుని యొక్క గురుత్వాకర్షణ శక్తుల ప్రభావాన్ని గురించినవి.

వాటి ప్రభావం వల్ల సముద్రంలో ఆటు పోటులు వస్తూవుంటాయనేది శాస్త్రజ్ఞులకేగాక, సామాన్యులకు కూడ తెలిసినవిషయమే. కాని, పొడిగావుండే భూమి కూడ అదే మాదిరిగా ప్రవర్తిస్తుందని అనుకోరు. భూమి కూడ గ్రహాల ఆకర్షణశక్తి ఫలితంగా కెరటాల మాదిరి చలనం కలిగివుంటుంది. విజ్ఞాన శాస్త్రంలో ఈ సంఘటనను నుటేషన్ అంటారు. ఇది చక్రభ్రమణం లాగ ఒక నిర్ణీతమైన కాలవ్యవధిలోను, ఒక స్పష్టమైన సందర్భంలోను పునరావృతం అవుతూవుంటుంది. దీన్ని తెలుసుకోడం చాలా క్లిష్టమైనపని. ఎందుకంటే విశ్వాకర్షణ శక్తులతోపాటు, గ్రహాల పరస్పర ఆకర్షణ శక్తులను, భూమి యొక్క మధ్య భాగాన్ని, ఉపరి భాగాన్ని వాటి పరిస్థితిని కూడ గమనించవలసి వుంటుంది.

ఇంతవరకు సోవియట్ పరిశోధకులుగాని, ఇతర దేశాల పరిశోధకులుగాని ఈ నుటేషను విలువలను కనుగొనడంలో "ఇంచుమించు" అనే పద్ధతిలోనే వెడుతున్నారు. వారు భూమి యొక్క మధ్యభాగం ద్రవరూపంలో వుందనీ, ఉపరి భాగం పూర్తిగా గట్టిగా వుందనీ భావించారు. ఆ విధంగా కట్టిన లెక్కలు సరియైనవని చెప్పడానికి వీలులేదు. యదార్థానికి దగ్గరలో వుండే పద్ధతిని మోలోడెన్‌స్కీ ఇటీవల కనిపెట్టాడు.

ఈ సూత్రాలను కనిపెట్టడంలో మోలోడెన్‌స్కీ అతని పూర్వులవలెగాక ద్రవరూపంలో వున్న భూమధ్య భాగపు మిశ్రమ స్వభావాన్ని, దాని ఉపరి భాగానికుండే సాగే గుణాన్ని కూడ లెక్కలోకి తీసుకున్నాడు. ఇది సమస్యకు సరియైన పరిష్కారమార్గాన్ని చూపించింది.

అందువల్లనే భౌతిక శాస్త్రపరిశోధనాల మోదోద్యోగులు మోలోడెన్‌స్కీ చేసిన పరిశోధనలను లెనిన్ బహుమతికి సిఫారసుచేశారు. ఈయన 30 ఏళ్లుగా భూగోళ పరిశోధనలు చేస్తున్నాడు. భూగర్భశాస్త్రానికి సంబంధించిఈయన చేసిన మొదటి పరిశోధనకు 1946లో ప్రభుత్వ బహుమతి లభించింది.

(బోరిస్ దునయేవ్)

లేఖావళి

స్వర్ణకారులకుసత్వరమే నిరుద్యోగ భృతి పంచిపెట్టాలి

ఆర్యా!

నేడు స్వర్ణకారులకంటె దురదృష్టవంతులు మరియొకరు కనిపించడంలేదు. బంగారం కంట్రోలుఉత్తర్వు వలన "ఎగదీస్తే బ్రహ్మహత్య, దిగదీస్తే గోహత్య" అన్న పరిస్థితి దేశంలో ఏర్పడినది. దేశ రక్షణకోసం ప్రభుత్వం యీ ఉత్తర్వు ప్రవేశ పెట్టినప్పటికీ, తత్ఫలితంగా వెంటనే లక్షలాది స్వర్ణకారులకు వృత్తిపోయింది.

స్వర్ణకారుల యిబ్బందులను తొలగించడానికి, భారతప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతగా ఆలోచిస్తున్నప్పటికి, వెంటనే యీ సమస్య పరిష్కారమయ్యే మార్గము కన్పించడములేదు. రెక్కాడితేగాని, డొక్కాడని స్వర్ణకారులు అంతవరకు వేచివుండాలంటేవారి ప్రాణం కడపదుటుంది. గ్రామగ్రామాన్నుంచి స్వర్ణకారుల నిరుద్యోగాన్ని గూర్చి వస్తున్నవార్తలు మిక్కుటంగా ఎంతో విషాదాన్ని కలిగిస్తున్నవి.

అందుచేత పరిస్థితులు యింకా విషమించకముందే నిరుద్యోగులయిన స్వర్ణకారులకు అన్ని రాష్ట్రాలలోను నిరుద్యోగభృతిని పంచిపెట్టడం అవసరంగా కన్పిస్తున్నది. దేశరక్షణకోసం ప్రజలు ప్రభుత్వంకూడాపరిధిని చి, సర్వశక్తులనొడ్డి పనిచేయవలసిన యీతరుణంలో దేశంలో ఒక భాగంగా వున్న స్వర్ణకారులు ఆకలితో అలమటించడం క్షేమం కాదు. అందుచేత ప్రశ్నమ్మాయ వృత్తులు కల్పించబడేవరకు నిరుద్యోగభృతి పంచిపెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు

అక్కల కోటయ్య
గుంటూరుజిల్లా చేనేతకాంగ్రెస్
అధ్యక్షులు

ఆసియా ఆర్థికాభివృద్ధి సంస్థ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

ఇకేఫ్ ఆధ్వర్యంలో ఆసియా ఆర్థికాభివృద్ధి ఇన్‌స్టిట్యూట్ స్థాపనకు 8.3 మిలియన్ డాలర్ల సహాయాన్ని ఇవ్వ ఐక్యరాజ్యసమితి ప్రత్యేకనిధి అంగీకరించినది. ఇది ఈ ఇన్‌స్టిట్యూట్ స్థాపనకు అయ్యేవ్యయంలో మూడింట రెండువంతులు. మిగతా 1.1 మిలియన్ డాలర్ల భారతదేశంతోసహా ఈ ప్రాంతరాజ్యాలు భరిస్తాయి.

ఈసమాచారాలాన్ని నేడులోకసభలో మంత్రి మనుభాయిషా తెలిపారు.

శ్రీ డి. సంజీవయ్యకు సగరంలో సన్మానం

హైదరాబాదు, ఏప్రి

హయాత్‌నగర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రము భవనానికి ప్రారంభోత్సవం

హయాత్‌నగర్, ఏప్రిల్ 26

హయాత్‌నగర్ పంచాయతి సమితికి చెందిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి ఇడివల ప్రణాళికా మంత్రి డాక్టరు యం. చెన్నారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. మధుసూదన్ రెడ్డి మంత్రికి స్వాగతము చెప్పారు. హైదరాబాదు జిల్లా కలెక్టరు శ్రీ వి.కె. బావా కూడా ప్రసంగించారు.



ఆయుర్వేదాశ్రమ్ ఫార్మసి లిమిటెడ్
స్టేషన్ రోడ్, అహమ్మద్‌నగర్

'V' చిహ్నాలు

మీ విజయ కాంక్షకు సంకేతం "V" చిహ్నం.

ఎల్లప్పుడూ ఒకటి ధరించండి

వెల ఒక రూపాయి మాత్రమే.

జిల్లాలలో కలెక్టర్లూ, జంటనగరాలలో హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ వీటి విక్రయానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

స. పౌ. సం. శా. ఆం. ప్ర.

దేశరక్షణ సందేశంతో

రెండు నాటికలు

సరిహద్దు సమరం

అగ్గిగుండెలు

రవీంద్రభారతిలో

ఇండియన్ నేషనల్ థియేటర్ చే

(27-4-1963) న సాయంత్రం 7 గంటలకు

ప్రదర్శన

టిక్కెట్లు:- రు. 2, రు. 1 మాత్రం.

వసూలైన మొత్తం దేశరక్షణ నిధికి యివ్వబడును.

టిక్కెట్లు సమాచార కేంద్రం (సమాచార పౌర సంబంధాల శాఖ, ముకరంజాహిరోడ్, హైదరాబాదు) వద్ద లభించును.



హైదరాబాద్-ఎ

ఆదివారం ఏప్రిల్ 28

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-45 భక్తిరంజని: (విజయవాడ నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశము, 7-20 సంగీత శిక్షణ 7-30 అమరవాణి 7-45 మంచాళ జగన్నాథరావు: వీణ 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి పాటలు, 8-30 సుబద్ధ సంగీత్ 8-45 పిల్లలకు పాటలు, 9-00 బచ్చాంకేలియే 9-30 వేణువు నిలయ విద్వాంసుడు 9-45 గీతమంజరి 10-00 సంగీత కచేరి 11-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక సుగమ సంగీత్ 2-10 ఉ-వా, 2-20 బాలవినోదం 3-00 కైవల్య సోపానలహరి సంగీత రూపకము (అల్లూరి వెంకటాద్రి జీవితము, కృతుల నాధారంతో) రచన: రజని సంగీతం విజయమారి వరదరాజఅయ్యంగార్ 4-30 ప్రసార సమాప్తి.

సా॥ 4-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 నగరవాణి 7-00 తె-వా 7-15 స్వామి గీత్ 7-30 హైద్రాబాద్ బి వలె, 8-00 చిత్రసీమ 8-30 ఆంగ్లంలో 8-40 మంచాళ జగన్నాథరావు; వీణ 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 (ఢిల్లీనుండి రిలే), 9-45 సుగమ సంగీత్ 10-00 మంచాళ జగన్నాథరావు; వీణ 10-30 ఆం-వా, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలో సై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలో సై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-30 కె. చంద్రమౌళి పి. కుప్పుస్వామి వయొలిన్ కె. ఎస్. ఆర్. కృష్ణమోహన్‌రావు: మృదంగం 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలో సై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె. 2-10 ఎం. ఎల్. వసంతకుమారి 2-30 హైద్రాబాద్ ఎ వలె, 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలో సై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వాద్యగోష్ఠి నిలయ విద్వాంసుడు 7-55 ఇందిరా గాంధి ఆంగ్ల ప్రసంగమునకు తెలుగు 8-00 హైద్రాబాదు ఎ వలె, 9-15 ఆంగ్లంలో 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-00 ఎమ్ ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్ 10-30 హైద్రాబాదు ఎ వలె, 10-35 జనగణమన ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥6-30 సుప్రభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటివిశేషం 7-20 సంగీత శిక్షణ 7-30 అమరవాణి (హైద్రాబాద్ నుండి రిలే) 7-45 త్యాగరాజకృతి సమాన్నయం: నేదునూరి కృష్ణమూర్తి 8-15 దేశభక్తి గేయాలు 8-30 పాలనెల్లి 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 చావలి కృష్ణమూర్తి 1-00 రంగవల్లి (హైదరాబాద్ నుండి రిలే), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి

3-00 కైవల్య సోపానలహరి సంగీతరూపకము (హైద్రాబాద్ నుండి రిలే), 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 స్వాతితిరునాళ్ పుదుక్కోట్టై ఆర్. కృష్ణమూర్తి వీణ: 7-45 హైద్రాబాద్ వలె 8-00 పద్మవ్యూహం సంగీత రూపకం రచన: కందుకూరి రామభద్రరావు సమర్పణ: వోలేటి వెంకటేశ్వర్లు 8-30 ఆంగ్లంలో 8-40 ఫిల్మ్ సంగీతము 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 భారతదేశం చైనా భూతం 9-30 ఆంగ్లంలో, 9-45 లలిత సంగీతం: ఎ. సీత ఎ. సత్యవతి 10-00 చావలి కృష్ణమూర్తి 10-30 ఆ. వా, 10-35 ప్రసారసమాప్తి.

సోవియట్‌సాయంతో పదిశాస్త్రీయ కేంద్రాలు

భారతీయ విశ్వవిద్యాలయాలలో ఏర్పాటు

మద్రాస్, ఏప్రిల్ 26

యునెస్కో పరిధిలో రష్యా ఆర్థిక సాంకేతిక సహాయముతో భారతీయ విశ్వవిద్యాలయాల్లో పదిశాస్త్రీయ కేంద్రాలు రానున్న ఆరు సంవత్సరాలలో ఏర్పరచబడుతవని భారతదేశంలోని సోవియట్ రాయబారి ఐ. ఎ. బెండిక్టోవ్ ఇచ్చట తెలిపారు. ఈ శాస్త్రీయ కేంద్రాల స్థాపనకై రష్యా 2.5 మిలియన్ డాలర్ల (ఇందులో 90 శాతం రూబుల్స్) విలువ గల సహాయాన్ని ఇస్తుంది.

"నేటి రష్యా" అను ఫొటో పుస్తకాల ప్రదర్శనకు ప్రారంభోత్సవము చేస్తూ పైసమాచారాన్ని వెల్లడి చేశారు. ఈప్రదర్శన సోవియట్ జీవితం సంస్కృతి కళలకు సంబంధించినది.

పారిశ్రామిక, ఆర్థిక, విద్యా, సాంస్కృతిక రంగాల్లో సోవియట్ రష్యా సాధించిన అభివృద్ధిని బెండిక్టోవ్ సవిస్తరంగా వివరించారు. భారతీయ రచయితల ఐదు వందల పుస్తకాల 17 మిలియన్ల ప్రతులు సోవియట్ రష్యాలో అచ్చువేయబడినవని మహాత్మా గాంధి, నెహ్రూ రాధాకృష్ణన్ రచనలు గూడ ప్రచురింపబడినవని, రవీంద్రనాథ్ టాగూర్ రచనల ప్రతులు మూడు మిలియన్ లు రష్యాలో సర్క్యులేషన్‌లో కలవని అన్నారు.

వచ్చే జులైలో మాస్కోలో మూడవ అంతర్జాతీయ చలనచిత్రోత్సవము జరుగుతుంది. ఈ సంవత్సరము వేసవిలో మాస్కోలో భారతీయ అర్టిస్టులు చిత్రాల ప్రదర్శన గూడా యేర్పాటు చేయబడుతున్నది.

150 మంది స్వర్ణకార మహిళల విజ్ఞప్తి

ఏలూరు, ఏప్రిల్ 26

ఏలూరు పట్టణములోని సుమారు 150 మంది స్వర్ణకార మహిళలు, తమ కష్టములను విన్నవించుకొనుచూ, ఖాదీబోర్డు వారికి మెమోరాండం పంపారు.

బంగారు కంట్రోలు వచ్చిన తరువాత గౌరవంగా జీవించే తమకుటుంబాలన్నియు నానాబాధలు పడుచున్నవని. తినతిండిలేక, కట్టుబట్టలేక, బడికి వెళ్ళే పిల్లలకు పుస్తకములు కొనలేక, పసిపిల్లలకు పాలుకొనలేక, ఇండ్లకు అద్దెఇవ్వలేక పోవడంవలన యజమానులు ఇండ్లు ఖాళీ చేయుమంటున్నారని, కనీసం స్త్రీలు పనిచేసుకుందామన్ననూ, పనిదొరుకుటలేదనియు, ఖాదీబోర్డువారు తమకు దారుడు బియ్యం పరిశ్రమనుగాని, లేక ఇటుకల పరిశ్రమనుగాని, లేక మరే ఇతర చేతిపరిశ్రమనుగాని స్థాపించి, తమ కష్టములకు కొంతవరకయినా తోడ్పడాలని ఖాదీబోర్డు వారికి మెమోరాండము పంపారు.

నల్లగొండ జిల్లాపై ఫిలిమ్ నిర్మాణం

నల్లగొండ, ఏప్రిల్ 26

నల్లగొండ జిల్లాకు సంబంధించిన ఒక ఫిలిమ్‌ను నిర్మించాలని సంకల్పించబడిందనీ అందు నిమిత్తం నిధులు సమకూర్చవలసినదిగా వివిధ పంచాయత్ సమితులను అభ్యర్థించడం జరిగిందని జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జి. యస్. రెడ్డి నిన్న ఇక్కడ తెలిపారు.

ఈ జిల్లా చరిత్రను సమితి ప్రాంతాలను, ఇక్కడ చూడదగ్గ ప్రాంతాలను గ్రామీణ వాలంటీర్ దళం; ప్రణాళికా పథకాల విజయాలను గూర్చి తెలియజేసే విధంగా ఈ ఫిలిమ్ నిర్మింపబడనున్నది.

డాక్టరు అంబేద్కర్ నిగ్రహ ఆవిష్కరణ

ఉస్మానాబాదు, ఏప్రిల్ 26

రక్షణమంత్రి వై. బి. చ్యవన్ నిన్న మధ్యాహ్నం ఉస్మానాబాదులో కీర్తిశేషులు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ నడుమెత్తు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ ప్రజలు అంబేద్కర్ ఉత్తమ గుణగణాల అలవరచుకోవాలని కోరారు. అంబేద్కర్ గొప్ప ప్రతిభావంతుడు భారత రాజ్యాంగ నిర్మాణం ద్వారా వీరి కీర్తి ప్రతిష్ఠలు ఉన్నత శిఖరాల అందుకొన్నవి అని అన్నారు.

స్వర్ణకారుల పద్దగల బంగారం జప్తు

తాడెపల్లిగూడెం, ఏప్రిల్ 26

ఏలూరులో 900 గ్రాముల బంగారం, సత్యవీడులో 2 వేల గ్రాముల బంగారం నగలు స్వర్ణకారుల వద్దనుండి జప్తు చేసినట్లు తెలుస్తున్నది.

మంచిర్యాల సిమెంటువర్క్స్ పనివారల డిమాండ్ల ఆమోదించాలని విజ్ఞప్తి

ఆదిలాబాద్, ఏప్రిల్ 26

మంచిర్యాల సిమెంట్ వర్క్స్ పనివారల డిమాండ్లను ఆమోదించి వారి యిబ్బందులను తొలగించవలసినదిగా మేనేజిమెంటుకు విజ్ఞప్తిచేస్తూ మంచిర్యాల సిమెంటు వర్క్స్ ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం యిటీవల ఒక తీర్మానం చేసింది. తొలగించబడిన వర్కర్లందరికీ తిరిగి ఉద్యోగాలు ఇవ్వాలనీ కూడా మరో తీర్మానంలో పేర్కొన్నది.

శ్రీ వి. రామలింగం ఈసందర్భంలో ప్రసంగించారు.



రాష్ట్రమెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డా॥ తోలేటి జనకరాజు రక్తదానం కావించారు.

చౌటుప్పల్‌లో గ్రామీణ వాలంటీర్ దళ శిక్షణ శిబిరం

నల్లగొండ, ఏప్రిల్ 26

చౌటుప్పల్‌లో గ్రామీణ వాలంటీరు దళం పునశ్చరణ తరగతుల శిబిరానికి పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ జి. అనంతరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

గ్రామీణ వాలంటీరుదళం రక్షణ లేబరుబ్యాంకులలో 2,210 మంది చేరినారని ఆయన అన్నారు. 31 మంది దళపతులకు శిక్షణ ఇవ్వబడినది.

వివిధ గ్రామ పంచాయతీలనుండి ఎన్నుకోబడ్డ 62 మంది దళపతులకు, గ్రామీణ అత్యవసర కమిటీ అధ్యక్షులకు చౌటుప్పల్‌లో శిక్షణ గరపబడుతున్నది.

సదాశివపేట కేంద్ర ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

సదాశివపేట, ఏప్రిల్ 26

ఈనెల 23 న కేంద్ర ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవము జరిగినది. మున్సిపాలిటీ వైస్ చైర్‌మెన్ శ్రీ యం; రాచయ్య పతాకావిష్కరణము చేశారు. మున్సిపాలిటీ వైస్ చైర్‌మెన్ శ్రీ బాలికొండ వెంకటేశము వస్తు ప్రదర్శనశాలను ఆవిష్కరించారు బాలురఆటల పోటీలు జరుపబడినవి. పంచాయతి పనిచెంట్ శ్రీ జె. రామారెడ్డి అధ్యక్షతన సమావేశము ప్రారంభమైనది. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. లక్ష్మయ్య వార్షిక నివేదికను సమర్పించిరి. పురప్రముఖులు బి.డి.ఒ. పాఠశాల పనిచేస్తున్నతీరును ప్రశంసించారు బడికి సర్వవిధమువా చేయూత నొసగుటకు వాగ్దానము చేసిరి. శ్రీ బిజ్జాల బుచ్చయ్య బడిఅభివృద్ధిదశను శ్లాఘించుచు బడికి స్వంతభవనము లేనందున, అట్టి కొరతను తప్పక అతితొందరగా తీర్చగలమని వాగ్దానము చేశారు. జిల్లా విద్యాశాఖాధికారైన శ్రీ గోపాలకృష్ణారావు ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానముచేసిరి. చివరకు అధ్యక్షుడు మాట్లాడుతూ పాఠశాలకు భవనము లేనందున అట్టి కొరతను తీర్చుటకు సర్వవిధముల సహాయము చేయగలరని వాగ్దానము చేశారు.

రామన్నపేట సమితి ప్రారంభోత్సవం

నల్లగొండ, ఏప్రిల్ 26

నల్లగొండ జిల్లాలోని రామన్నపేట పంచాయత్ సమితికి రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఏప్రిల్ 24 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు జి. ఎస్. రెడ్డి ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించారు. ఈ పంచాయతి సమితి ప్రారంభోత్సవంతో రామన్నపేట తాలూకాలో నూతన శకం ఆరంభమవుతుందని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు.

పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కె. వెంకట్రామరెడ్డి మంత్రికి స్వాగతం చెప్పుతూ, ధర్మారెడ్డిగూడా గ్రామంలో మూసీనదిపై ఆనకట్టను మెరుగుపరచాలని విజ్ఞప్తి దేశారు,

దీన్ని మెరుగుపరచడంద్వారా రామన్నపేట, నల్లగొండ తాలూకాలోని 15 వేల ఎకరాల భూమి సేద్యానికి యోగ్యం కాగలదని ఆయన అన్నారు.

5 వ వారం

బసంత్ నటరాజ్

లలితా శివజ్యోతి ఫిలిమ్స్ వారి...

లవకుశ

నిర్మాత: సమస్త కళారి నిర్మాత దర్శకత్వం: ఎన్. శంకరరెడ్డి-సి.పుల్లయ్య & సి.యస్.రావు

ప్రతి రోజూ 3 ఆటలు... 2 గం. 9 గం. 9.45 గం.

నేడే చూడండి

కళాప్రపూర్ణ థియేటర్స్:

ఇరుగు పొరుగు

తా: ఎన్. టి. రామారావు, జానకి, కృష్ణకుమారి, గుమ్మడి, రేలంగి.

జగత్

సైదాబాద్, హైదరాబాద్.

ఆటలు: 2-45, 6-15, 9-30.

తామర, గజ్జి, తదితర చర్మవ్యాధులకు శీఘ్రవంతముగా పనిచేయు

రింగోజోన్

ఆయింట్‌మెంట్ & లోషను

RINGOZONE

జోన్ కెమికల్ కంపెనీ, బొంబాయి-13

దివాన్ దేవిడినద్ద 28—4—63 ఆదివారం ఉ॥ 10 గంటలకు

గొప్ప వేలం

నిజామ్స్ ప్రయివేట్ ఎస్టేట్ మోటార్ గ్యారేజీలోని ఫియట్, కాన్‌సెల్, సిగర్, బైక్, హిందుస్తాన్ కార్లు, జీప్ మోటార్ కార్లు, ఫర్నీచర్, క్రాకరీ, డ్యూరీలు, సైకిళ్లు, పంకాలు, గృహాలంకరణ వస్తువులు, బోకేసులు మూసివేయబడిన పాపు ఫర్నీచర్, రంగూన్ టేక్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, గర్డర్లు, కానిటరీ ఫిట్టింగులు, ఇనుపకమ్మలు, కరుగేబెడ్ బిల్డింగ్ మరియు నిర్మాణపు వస్తువులు గలవు. నేడే తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్ ఆక్షనీర్స్

ఫోన్: 44111

నేటి రాత్రి నేటి రాత్రి

అంజలీ ప్రొడక్షన్స్:

సువర్ణసుందరి

(తెలుగులో డ్రామాప్రింటు)

తా: అంజలి, నాగేశ్వరరావు, గుమ్మడి, రేలంగి.

కమల్-ఛాదర్ ఘాట్

ఆటలు: 2-15, 6-00, 9-30.

4వ సంయుక్త వారం

శ్రీ హరిహర మూవీస్ వారి:

తల్లి బిడ్డలు

తా: కృష్ణకుమారి, రాజశ్రీ, హేమలత, నాగయ్య లింగమూర్తి, హరనాథ్, శివరావు, మీనాకుమారి.

దర్శకత్వం: పి. ఎస్. శ్రీనివాసరావు.

సంగీతం: బి. శంకరరావు (హైదరాబాద్)

దిల్‌షాద్-హైదరాబాద్ రాజేశ్వర్-సికింద్రాబాద్

ఆటలు: 2-45, 6-00, 9-30.

—యస్. యస్. ఎ. పి. విడుదల.

12 వ సంయుక్త వారం

శ్రవణానందమైన సంగీతం విని ఆనందించండి

చూచినవారు మరలచూచి ఆనందించుచున్నారు.

చిత్రాలయా సమర్పించు శ్రీధర్ వారి:

దిల్ ఏక్ మందిర్

తా॥ మీనాకుమారి, రాజేంద్రకుమార్, రాజ్‌కుమార్, మహమూద్, సుభాషిణి.

కథ, దర్శకత్వం: శ్రీధర్

సంగీతం: శంకర్-జైకిషన్

నౌరంగ్-హైదరాబాద్ ప్యారడైజ్-సికింద్రాబాద్

ఆటలు; 3-30, 6-30, 9-30.

మరియు హాబీబ్—నాందేడ్. —చిత్రలోక్ విడుదల

అద్భుతమైన 6వ సంయుక్త వారం

అందరు చూడవలసిన చిత్రం



అన్నపూర్ణావారి

బదువుకున్న అమ్మాయిలు

దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు * నిర్మాత: D. మధుసూదనరావు, బి.ఎ., యమగ

సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

తా॥ నాగేశ్వరరావు, సావిత్రి, కృష్ణకుమారి, ఇ. వి. సరోజ, రేలంగి, గుమ్మడి, పద్మనాభం, సూర్యకాంతం.

దీపక్ హైదరాబాద్ ఆటలు: 2-30, 6-00, 9-30.

అంజలి సికింద్రాబాద్ ఆటలు: 2-30, 6-15, 9-30.

6వ సంయుక్త వారం

పుష్ప పిక్చర్స్ వారి:

తాజ్ మహల్

(ఈస్టుమన్ కలర్)

ప్రభాత్ అలంకార్

హైద్రాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30

మరియు స్టేట్—బారంగాడ్

—విజయ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

శ్రావ్యమైన సంగీతముతో ఆహ్లాదకరమైన సన్నివేశములుగల అద్భుతచిత్రమని ఏకగ్రీవంగా పొగడుచున్నారు.

నవకేతన్ సమర్పించు:

తరేఘుర్కా సామ్నె

రచన, దర్శకత్వం: విజయానంద్. నిర్మాత: దేవానంద్. సంగీతం: ఎస్. డి. బర్మన్.

తా: దేవానంద్, నూతన్, ప్రవీణ్ చౌదరి, రషీద్ ఖాన్, హరీంద్రనాథ్ ఛటోపాధ్యాయ, ప్రతిమాదేవి, రాజేంద్రనాథ్, ఓంప్రకాశ్.

లిబర్టీ బషీర్ బాగ్ — ప్రకాశ్ మంగల్ ఘాట్ — మనోహర్ సికింద్రాబాద్

నేడు, రేపు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

మూడు థియేటర్లలో నేడు ఉ॥ 10-00 నుండి 1-00 గం॥ మరియు ఆటల సమయముల యందు అడ్వాన్సు బుకింగ్.

—శ్రీబాలాజీ పిక్చర్స్ రిలీజ్.

నేడే ఆఖరి రోజు

ఎవరు దొంగ?

—: (తెలుగు) :—

తా॥ బి. సరోజాదేవి, ఉదయకుమార్, వీరప్ప మొదలగువారు గలరు.

సాగర్ టాకీస్ - హయిద్రాబాద్

రేపటి నుండి

పక్షిరాజాస్: **బీదల పాట్లు** (తెలుగు)

(లేమిసరబుల్స్)

తా: లలిత, పద్మిని, రాగిణి, నాగయ్య.

నేటి రాత్రి నేటి రాత్రి

వసంతైన పాటలు:

(1) ఏ దిల్ కిస్కా దూఁ..... (2) గ్వాలిన్ ఛట్కే మోహె లగన్ లగీ నట్ ఖట్ కీ.....
(3) కితినీ హసీన్ హో తుమ్..... (4) జబ్ తక్ దునియా రహే రహేగా తేరా నామ్ మేరా నామ్....

మరి 4 పాటలు గలవు.

బి. డి. కపూర్స్: సంగీతమయ చిత్రం.

ఏ దిల్ కిస్కా దూఁ

తా॥ శశికపూర్, రాగిణి, జయశ్రీగాడ్కర్, జీవన్, అమర్, హాస్యచక్రవర్తి ఆగా.

దర్శకత్వం: కె. మిశ్రా సంగీతం: ఎక్బాల్ ఖురేషి

రాయల్ హైద్రాబాద్ ఆటలు: 3-15, 6-15, 9-30.

మినర్వా సికింద్రాబాద్ ఆటలు: 3-15, 6-30, 9-30.

—మ్యూజికల్ ఫిల్మ్స్ విడుదల.

విద్యాపథకాలపై కేటాయింపు తగ్గించకూడదు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

విద్యకు ముఖ్యంగా ప్రాథమిక విద్యా అభివృద్ధికై ఈ ప్రణాళికా కాలంలో కేటాయింపబడిన ధనంలో చేయబడిన తగ్గింపులను పునరుద్ధరించవలెనని పార్లమెంటుయొక్క విద్యా విషయాల సలహా కమిటీ కోరింది.

ఈ కమిటీ కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి అధ్యక్షతన సమావేశమై రక్షణ పథకాలకు ఇవ్వవలసినంత ప్రాధాన్యాన్ని విద్యా విధకాలకు గూడా ఇవ్వాలని విద్యా పథకాలకై ఇవ్వబడిన మొత్తాలలో కోతకూడదని అభిప్రాయపడినది. దేశ రక్షణ మరియు అభివృద్ధియొక్క దీర్ఘకాలిక అవసరాల విద్య తీర్చగలదని నేటి అత్యవసర పరిస్థితిలో ఇంకా విద్యకై ఎక్కువ ధనాన్ని వ్యయపరచాలని కోరబడినది.

1963-64 విద్యా సంవత్సరంనుండి జాతీయ క్రమశిక్షణ మరియు వ్యాయామ కార్యక్రమాల ప్రవేశపెట్టాలని ఈ కమిటీ సూచించింది. అనుబంధ కేడెట్ కోర్ స్కీము అనవసరమని అభిప్రాయపడింది.

పారిశ్రామిక సంస్థలకు ఇచ్చిన ఋణాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

పునరావాస పరిశ్రమల కార్పొరేషన్ వివిధ పారిశ్రామిక సంస్థలకు ఇచ్చిన అప్పుల బాబతు రావలసిన బాకీ 31-3-63 వ తేదీ వరకు రు. 6915802 అనిపరిశ్రమలమంత్రి కానుంగో నేడు లోకసభలో తెలిపారు.

భారత రక్షణ బృందం లండన్ ప్రయాణం

వాషింగ్టన్, ఏప్రిల్ 26

చైనా దు క్రమణను ఎదుర్కోవడానికి అమెరికా నుండి దీర్ఘకాల స్వల్పకాల సైనిక సహాయాన్ని స్వీకరించడానికి సంబంధించిన సాంకేతిక చర్చలను పూర్తిచేసుకున్న తర్వాత భారత రక్షణ బృందం శనివారంనాడు ఇక్కడి నుండి లండన్‌కు బయలుదేరనున్నది. ఈబృందానికి శ్రీఎస్. భూతలింగం నాయకత్వంవహిస్తున్నారు.

అక్కడ బ్రిటన్ అధికారులతో ఈ బృందం వారం రోజులపాటు చర్చలు జరుపుతుంది. ఈ లోపున వైమానిక దళ వైస్ మార్షల్ శ్రీ అర్జున్ సింగ్ కెనడాకు వెళ్ళి అక్కడి అధికారులతో సంభాషణలు జరుపుతారు. శ్రీటి.టి.కృష్ణమాచారిఇక్కడికి రావడానికి ఈ బృందం కొంత ప్రాతిపదికను తయారు చేస్తున్నది.

భారత, అమెరికా అధికారులు ఈ చర్చలకు సంబంధించిన విషయాలను అతిరహస్యంగా ఉంచినప్పటికీ, భారత దేశానికి కావలసిన సైనిక సహాయం పై భారత రక్షణ బృందం చర్చించినట్టు పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

ఇండియాకు 80 మిలియన్ డాలర్ల మేరకు సహాయం చేయాలని ప్రస్తుతం అమెరికా ఉద్దేశిస్తున్నదనీ. అయితే శ్రీ కృష్ణమాచారి పర్యటన ఫలితంగా దాన్ని వెయ్యి మిలియన్ల డాలర్ల వరకు పెంచ వచ్చని అమెరికా అనధికార వర్గాలు సూచన ప్రాయంగా తెలుపుతున్నాయి.

సూపర్ సానిక్ విమానం ఇవ్వడట

ఇండియాకు సూపర్ సానికు విమానం లభ్యం కాదేమోనని ఈ వర్గాల వారే పేర్కొంటున్నారు.

ప్రస్తుతం పర్యటిస్తున్న భారత రక్షణ బృందంతో రాజకీయ సమస్యలను ప్రస్తావనకు తీసుకరానప్పటికి, భారీ ఎత్తు సైనిక సహాయానికి కాశ్మీర్ సమస్య పరిష్కారం కావాలన్న షరతును అమెరికా ప్రభుత్వం విధిస్తున్నట్టు స్పష్టమవుతున్నది.

అయితే ఈ నిందను కాంగ్రెస్ పై మోపుతున్నట్లు తెలుస్తున్నది.

కాంగ్రెస్‌తో ఆట్టే ఇబ్బందిలేదనీ ఉన్నదల్లా పరిపాలన శాఖతోనేనని అనధికార పరిశీలకులు ఇక్కడ విశ్వసిస్తున్నారు.

గృహస్థి

అత్యద్భుతసాహసోపేతమైన కుటుంబ గాథాచిత్రము

a జెమినీ పిక్చర్

ప్యాలెస్- హైద్రాబాద్

అజంతా- సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

నిర్మాత: ఎస్. ఎస్. వాసన్

దర్శకత్వం: కిషోర్ సాహు

సంభాషణలు: పండిట్ ముకరమ్‌శర్మ

పాటలు: షకీల్ సంగీతం: రవి

ముఖ్యమైన జిల్లా కేంద్రములలో కూడా నడుస్తున్నది.



బేతంచర్లలో శేషారెడ్డి హైస్కూలు భవనాలను ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి 24వ తేదీన ప్రారంభించినప్పటి దృశ్యం. సభకు వైద్యమంత్రి శ్రీ శివరామప్రసాద్ అధ్యక్షత వహించారు.

జరీఉత్పత్తులుబంగారు నగల ఎగుమతి

ప్రోత్సాహ పథకాలు పరిశీలింపబడుతున్నాయని మనుభాయిషా వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

అసలైన జరీ ఉత్పత్తులు విలువగలరాళ్ళు పొదిగిన బంగారు నగలు, ఎనామిల్ చేయబడిన "కుందన్" నగల ఎగుమతిని ప్రోత్సహించేందుకు కొన్ని స్కీములు పరిశీలింపబడుతున్నాయని అంతర్జాతీయ వాణిజ్యమంత్రి మనుభాయిషా నేడులోకసభలో తెలిపారు.

డా॥ సింఘవి వేసినప్రశ్నకు సమాధానమిస్తూ అసలు జరికి సంబంధించిన స్కీముకు తుదిరూపు ఇవ్వబడిందని ఒకటి రెండురోజులలో ఇది ప్రకటింపబడుతుందని శ్రీ షా తెలిపారు. 14 వన్నె బంగారునగలస్కీము ఒకవారం రోజులలో ప్రకటింపబడుతుంది.

22 వన్నె బంగారునగలగూర్చి మాట్లాడుతూ బంగారుకంట్రోలు బోర్డుచే సెలక్టు చేయబడిన 100 ప్రదర్శన శాలల్లో 22 వన్నెనగలు ఉంచబడి ఎగుమతి ప్రోత్సాహ పథకముక్రింద విక్రయింపబడుతాయన్నారు మనూభాయి షా.

బంగారుతోకాక ఇతర లోహాలతో చేయబడే నగలు విలువయిన రాళ్లు పొదగబడినవి, విదేశాలకు ఎగుమతి చేయబడుతున్నాయని ఈ స్కీము అమలులో ఉన్నదని పీరు సూచించారు.

సరోజినీనాయుడు స్మారక శిశు ఆస్పత్రి

ప్రధాని నెహ్రూచే శంకుస్థాపన

అలహాబాదు, ఏప్రిల్ 26

సరోజినీనాయుడు స్మారక పిల్లల ఆస్పత్రికి ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ శంకుస్థాపన చేశారు. ఇది ఏబది పడకల పిల్లల ఆస్పత్రి. రు. 11 లక్షల వ్యయంతో నిర్మాణానికి ఇది నిర్దేశింపబడినది.

పశ్చిమ బెంగాల్ గవర్నర్ కుమారి పద్మజానాయుడు మహారాష్ట్ర గవర్నర్ విజయలక్ష్మి పండిత్, గుజరాత్ ముఖ్యమంత్రి డాక్టర్ జీవరాజ్ మెహతా ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి సి. బి. గుప్తా మధ్య ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ కె. ఎన్. కట్జూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు.

సరోజినీనాయుడు స్మారకార్థం అనువైన చిహ్నంగా ఈ పాఠశాలను పర్వరచాలన్న ఈ కోర్కె పన్నెండు సంవత్సరాల తర్వాత నేటికి పూర్తి అవుతున్నందుకు ప్రధాని నెహ్రూ సంతోషాన్ని వ్యక్తంచేశారు. సరోజినీ దేవిపేర పిల్లల ఆస్పత్రిని ఏర్పరచడం ఎంతో ఉచితంగా ఉన్నదని మహిళా ఉద్యమంలో అగ్రగామిగా ఉన్న బహుముఖ ప్రజ్ఞాశాలిని అని నెహ్రూ అన్నారు.

కొడంగల్ బ్లాకులో దళపతుల శిక్షణ కార్యక్రమం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 26

కొడంగల్ బ్లాకుకుచెందిన దళపతుల అత్యవసర కమిటీల అధ్యక్షుల శిక్షణా కార్యక్రమం ఇటీవలఇక్కడ సమాప్తమైనది. చివరిరోజు జరిగి కార్యక్రమంలో కలెక్టరు శ్రీదస్తగిర్ ఖురేషి ఉపన్యసిస్తూ, అత్యవసర పరిస్థితి మూలాన, పనులు సత్వరమే పూర్తి అవుతున్నాయనీ సాధారణముగా కొన్నేళ్లుపట్టే కార్యక్రమాలను అనతి కాలంలోనే పూర్తి చేస్తున్నారన్నారు. గ్రామీణ వాలంటీర్ దళం పథకాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

కొడంగల్ సమితి అధ్యక్షుడు శ్రీ శ్రీనివాసరెడ్డి కలెక్టరుకు స్వాగతం చెప్పారు.

నగరంలోని వరదబాధితులకు భూములు కేటాయింపు

హైద్రాబాదు, ఏప్రిలు 26

గతసంవత్సరం వరదల మూలాన ఇబ్బందులకు గురియైన ప్రజలకు పునరావాసం కల్పించే నిమిత్తం ఉభయ నగరాలలో వేర్వేరు ప్రాంతాలలో మేయర్ సహాయక సంఘం సేకరించిన భూములను ఆయాప్రాంతాల మునిసిపల్ కార్పొరేటర్ల సహకారంతో వరదబాధితులకు కేటాయించడానికి నిర్ణయించబడింది.

బొకారో ఉక్కు కర్మాగారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

బొకారో ఉక్కు కర్మాగారంపై యునైటెడ్ స్టేట్సు సాంకేతిక బృందం రిపోర్టు వాషింగ్‌టన్‌లో వచ్చే వారం విడుదల కాగిలదు. ఈ రిపోర్టు ప్రతి ఒకటి భారత ప్రభుత్వానికి ఈవరకే అందినది.

మెసర్స్ కల్వసూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ అండ్ కమిషన్ ఏజంటు

ఫోన్ నెం. 41412 (42262)

హైద్రాబాద్, ఏప్రిల్ 26

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)

పాలకులు బియ్యం	51-00 54-00
గుజ్జలు	55-00 56-00
నెం 19 నెంబర్లు	52-00 54-00
దొడ్డు బియ్యం	49-00 52-00
బసంగి	41-00 52-00
నానకరాంలు	55-00 55-00
బంగారు తీగెలు	60-00 62-00
గొట్టె బియ్యం	43-00 46-00
24 నెంబర్లు	65-00 67-00
ఎస్. కె. కె. బియ్యం	64-00 65-00
కొత్తసాంబర్లు	57-00 64-00
పాత సాంబర్లు	63-00 75-00
కుసుమ బియ్యం	54-00 59-00
పచ్చజొన్నలు	32-00 36-00
చట్టజొన్నలు	28-00 33-00
తెల్లజొన్నలు	44-00 48-00
పసుపు	149-00 150-00
కందులు పెదవి	58-00 62-00
కందులు చిన్నవి	53-00 56-00
మినుములు	71-50 74-00
సెనగలు	42-50 43-30
పెసలు	42-00 46-00
ఉలవలు	29-00 32-00
తెల్లం	70-00 80-00
మిరపకాయలు	160-00 282-00
చింతపండు	50-00 85-00
ఉల్లిగడ్డ	12-00 18-00
యెల్లిగడ్డ	55-00 85-00
తెల్లనువ్వులు	98-00 101-00
ఆముదాలు	57-00 59-00
ధనియాలు	55-00 75-00
కుసుమలు	43-00 45-50
ఇలాతి పల్కు పెద్దది	92-00 96-00
ఇలాతిపల్కు సం॥ 18	62-00 64-00
బన్సి గోధుమలు	60-00 70-00
శర్‌బతి గోధుమలు	50-00 57-00
కంది పప్పు పెద్దది	80-00 83-00
కంది పప్పు చిన్నది	74-00 00-00
సెనగ పప్పు	58-00 54-00
మినుప పప్పు	100-00 102-00
పెసరపప్పు	66-00 68-00
ల్కునూనె 10కిలో	16-00 16-25
కల్నిపిండి	23-00 23-50
అనుములు	37-00 42-00
పత్తిగింజలు	

ఐర్లాండుకు ఇండియా తేయాకుఎగుమతులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

ఐర్లాండ్‌కు భారతదేశపు తేయాకు ఎగుమతులు పెరుగుతున్నవి. 1962లో 7243 వేల కిలో గ్రాముల తేయాకు యెగుమతి చేయబడింది.

1959 లో భారతదేశం ఐర్లాండ్‌కు 7463 వేల కిలోల తేయాకు ఎగుమతి చేయగా 1960 లో ఇది 6241 వేల లోలకు 1961 లో 6471 వేల కిలోలకు తగ్గింది.

ఈ సమాచారాన్ని అంతర్జాతీయ వాణిజ్యమంత్రి మనుభాయిషా నేడు లోకసభలో తెలిపారు. 1961 లో సిలోన్ ఐర్లాండ్‌కు 2411 వేల కిలోల తేయాకును ఎగుమతి చేసింది.

జాతీయ రక్షణ పత్రాల అమ్మకం నిలుపుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

జాతీయ రక్షణ పత్రాల అమ్మకం యీనెల 30 వ తేదీ మంగళవారము తరువాత నిలుపు చేయబడుతుందని భారత ప్రభుత్వం ప్రకటించింది.

లేబర్ & ఎంప్లాయిమెంట్ మంత్రాంగం

రాంచీలో భారత ప్రభుత్వము భారీఎత్తున నిర్వహించుచున్న దిగువ నుదాహరించిన మెషీన్లు/ వృత్తులకు అనుభవజ్ఞులైన ఆపరేటర్లు భారీ సంఖ్యలో కావలెను.

(1) గాస్‌కట్టింగ్ (2) ప్లానింగ్ (3) మిల్లింగ్ (4) హీట్ ట్రీటింగ్ ఫర్నేసెస్ (5) క్రేన్స్ (హెవీ డ్యూటీ) (6) సెంటర్ లేత్స్ (7) వెర్టికల్ టర్నింగ్ మరియు బోరింగ్ (8) గ్రైండింగ్ (9) టర్రెట్ లేత్ (10) స్లోటింగ్ (వెర్టికల్ అండ్ హారిజాంటల్) (11) ఫర్జింగ్ హామర్ (12) ఎలక్ట్రోప్లేటర్ (13) సెంట్రిఫ్యూగల్ కాస్టింగ్ మెషీన్ (14) వుడ్ వర్కు మెషీన్ (15) బ్రోచింగ్ (హారిజాంటల్ అండ్ వెర్టికల్) (16) ఆటోమేటిక్ స్క్రూ కట్టింగ్ లేత్ (17) బ్యాలన్సింగ్ మెషీన్ (స్టాటిక్) (18) గేర్ కట్టింగ్ (19) ఏర్ కంప్రెస్సర్ (హెవీడ్యూటీ)

(1) పైన పేర్కొనబడినట్టి మెషీనులపై పనిచేయునున్న (2) వృత్తి సర్టిఫికెట్లుపొందియున్న (3) అసెంబ్లీ/ లేఔట్ డ్రాయింగుల పూర్తిగా చదువగలిగియున్న (4) మెషీన్ పనిముట్లు. పరికరములు, అసెసరీస్ అండ్ జిగ్స్ ఫిక్చర్స్ ప్లాంట్, ఎక్విప్ మెంట్‌లకు సంబంధించిన విజ్ఞానము కలిగియున్న వారికి ప్రాధాన్యం యివ్వబడును.

ఎన్నికయిన అభ్యర్థులు తమ అనుభవము/ విద్యా యోగ్యతలపై నదిగువ నుదహరించిన స్కేళ్ళలో దేనిలోనైన నిర్ణయించబడుదురు.

(1) రు: 350-20-450-25-575.
(2) రు: 300-20-500-25-525.
(3) రు: 210/ 250- 20- 450- 25-475.
(4) రు: 210- 10- 290- ఇబి- 15-380.
(5) రు: 175- 6- 205- 7- 240- 8-256.
(6) రు: 150-5- 175- 6- 205- ఇబి-7-240,
(7) రు: 140-5-175.
(8) రు: 110-3-131-4-143.

వయస్సు: 45 సం॥ లోపు వుండుట ముఖ్యం, మంచి అనుభవము, మేధావులైన అభ్యర్థులు నిమ్నజాతులు/కొండ తరగతుల వారికి 5 సం॥ వయస్సు సడలింపబడును.

బేసిక్ వేతనమునకు, కరువుభత్యం. నిర్మాణము మరియు ఇతర అలవెన్సులు ప్రవేశపెట్టబడును ప్రత్యేక విద్యా యోగ్యత, అనుభవముగల వారికి స్కేలులో వున్న ఎక్కువ ప్రాథమికవేతనం మంజూరీ చేయబడును,

పై అర్హత పూర్తి చేయకలిగియున్న అభ్యర్థులు ఇతర వివరములకు సమీపమున గల ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజితో వెంటనే సంప్రదించి తమ దరఖాస్తులను ఎంప్లాయిమెంటుకు 18-5-1963లోపున అందజేయగలరు.

DA: VI (7)/ 63.

నేడే చూడండి

భూకైలాస్

(కొత్త ప్రింటు)

తా: నాగేశ్వరావు, ఎన్. టి. రామారావు, జమున, ఎస్. వి. రంగారావు, హెలెన్.

సూర్ మహల్ (అంబర్‌పేట, హైద్రాబాద్)

ఆటలు: 3-15, 6-30, 9-30.

గోపనేపల్లి రైతుచే ఎకరాకు 43 బస్తాల ధాన్యం

మహబూబ్‌నగరు, ఏప్రిల్ 26

దేవరకద్ర బ్లాకులోని గోపనేపల్లి గ్రామానికి చెందిన శ్రీ బుచ్చారెడ్డి అను రైతు ఇటీవలి శాంతి పంట క్రింద ఎకరాకు 3200 కిలోగ్రాముల వరి ధాన్యం పండించాడు.

శ్రీ బుచ్చారెడ్డికి చెందిన పొలంలో ఐదుచోట్ల జిల్లావ్యవసాయాధికారి గులాంఅహ్మద్ సూచనల్లు జరిపించారు.

వెనుకబడిఉన్న ఈ జిల్లాలో ఎకరాకు 43 బస్తాలు ధాన్యం పండించడం గరిష్టస్థాయి.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం

26 ఏప్రిల్ 1963.

సప్లిమెంటరీ అజెండా

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ బాడీ సమావేశం 1963 ఏప్రిల్ 29 సోమవారంనాడు దారుష్ఫాలోని కార్పొరేషన్ హాల్లో యీ దిగువ అంశములు కూడా పరిశీలించడానికి జరుగుతుంది:

40. మురికిపేటల నిర్మూలనపథకాలను అమలుపరచడంవిషయం కౌన్సిలర్ శ్రీ బి. ఎం. రాజ్ తీర్మానం.
41. ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డునుండి విద్యుచ్ఛక్తి ఒకేపాయింట్ వద్ద సప్లయి అయితే మిగతా పంపిణీఅంతా మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యాన జరిగే విషయమై కౌన్సిలర్ శ్రీ దేవేంద్రపురీ గోస్వామి తీర్మానం.
42. మున్సిపల్ శివార్లలో గల ధోబీలకు స్వచ్ఛమైన నీరు వగైరా సౌకర్యాలకై కౌన్సిలర్ శ్రీ దేవేంద్రపురీ గోస్వామి తీర్మానం.
43. మూసీనదిలోని మురుగునీరువల్ల పర్యవసించేఅనారోగ్య వాతావరణాన్ని తొలగించేందుకు సూచన నిచ్చే నిమిత్తం అడ్‌హాక్ కమిటీ ఏర్పాటుపై కౌన్సిలర్ శ్రీ దేవేంద్రపురీ గోస్వామి తీర్మానం.
44. హైద్రాబాద్ సికింద్రాబాద్ నగరాల్లో అనధికారికంగా నిర్మించేవాటిని అరికట్టేందుకు సంచారఅధికారిదళం ఏర్పాటునుగురించి కౌన్సిలర్ శ్రీ మహ్మద్ అహ్మద్ తీర్మానం.

కార్యదర్శి.

ప్రకటన

హైద్రాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లో పంచదార పంపిణీకై టోకు వ్యాపారస్థుల్లో ఒకరముగా మేము ఆంధ్రప్రదేశ్ సుగర్ డీలర్ లైసెన్సింగ్ ఆర్డర్ 1963 ప్రకారం హైద్రాబాద్ కలెక్టరుచే నియమింపబడినట్లు కొనుగోలుదారు లందరకూ తెలియపరచుటకు సంతసిస్తున్నాము. కొనుగోలుదార్లకు చక్కెర యీ దిగువ పేర్కొనబడిన మా బ్రాంచీల్లో 27-4-1963 నుండి కిలో రు. 1.18 లకు అమ్మబడును.

సంఖ్య	బ్రాంచీలు	బ్రాంచి నెం.	చిరునామా
1.	హిమాయత్‌నగర్	1	మెయిన్ నెం. 3-6-729 హిమాయత్‌నగర్
2.	నల్లకుంట	2	మెయిన్ నెం. 2-1-337 బి, నల్లకుంట
3.	విద్యానగర్	3	1-9-642, యూసుఫ్ బాగ్
4.	ముషీరాబాద్	4	1-7-392/15-16 దాకారం, ముషీరాబాద్
5.	సుల్తాన్ బజార్	5	4-4-280 సుల్తాన్ బజార్
6.	మలక్ పేట	6	16-9-442/- పాత మలక్ పేట
7.	అలియాబాద్	7	18-4-699/5,6,7 అలియాబాద్ వెలువల
8.	కేశవగిరి	8	18-9-213 అండ్ 214
9.	లాల్ దర్వాజా	9	18-6-755 లాల్ దర్వాజా వెలువల
10.	మైసారం	10	న్యూమల్గీ
11.	దబీర్‌పురా	11	— —
12.	అమీర్ పేట	12	12-10-123 అమీర్ పేట
13.	మురాద్‌నగర్	13	12-2-95 మురాద్‌నగర్
14.	మారెడ్ పల్లి	14	— —
15.	సీతాఫలమండి	15	12-10-123 సీతాఫలమండి
16.	రికాబ్ గంజ్	16	21-1-274 ఘాన్సిబజార్
17.	బేగంబజార్	17	— —

నగరములోని ఇతర చిల్లర వ్యాపారస్థులుకూడా పర్మిట్లకై బిజినెస్ మ్యానేజరుకు దరఖాస్తు పెట్టుకొని తమ స్టాకుల్ని మానుండి పొందవచ్చును.

ఇతర వివరాలకు;-

బిజినెస్ మేనేజర్‌కు వ్రాయండి. లేదా కలువండి.

ది గ్రేటర్ హైద్రాబాద్ కేంద్రకొనుగోలుదార్ల సహకారస్టోర్స్ లిమిటెడ్ హిమాయత్ నగర్, హైద్రాబాద్.

(సం) బిజినెస్ మేనేజర్

ప్రతివారు తప్పక చూచి ఆనందించండి

హైద్రాబాద్ నందు

అత్యంత ఆకర్షణీయమైన

సాయంప్రదర్శన

గుర్తుంచుకోవలసిన రోజు

17-5-1963

ఉత్సవం: తెలుగు చిత్రరంగం లోని తారల ఉత్సవం

జాతీయ రక్షణ నిధికై ముందంజవేయండి

డి. ఐ. పి. ఆర్. (ఆం. ప్ర.)

Reited Printed and Published by N. Narotham Reddy M A. for the Golkonda Publication Ltd at Golkonda Printing press Hyderabad (A. P.)